ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 11 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 69
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్,మార్చి10(సాక్ష్యం): మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలు చేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు

మిగతా 2 లో..



## గ్రూప్-1 పరీక్షల ఫలితాలు విడుదల

హైదరాబాద్,మార్చి10(సాక్ష్యం): ఎట్టకేలకు తెలంగాణ గ్రూప్-1 పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షల ప్రొవిజనల్ మార్కులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు లాగిన్ వివరాలతో మార్కులు చూసుకోవచ్చని పేర్కొంది. 563 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ చివరివారంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగ్గా.. 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

### 39సార్లు కాకుంటే 99 సార్లు

# ఢిల్లీ వెళతాం

### అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం

### ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

### అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం

### మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతున్నం

- కేసీఆర్‌ను కుర్చీల్లోంచి దించింది నేనే
- కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యంలేదు
- కిషన్‌రెడ్డికి నిధులు తెచ్చే సత్తాలేదు
- మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడియాతో ఇష్టాగోష్ఠిగా సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,మార్చి10(సాక్ష్యం): ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని

మిగతా 2 లో..

### ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల

# నామినేషన్లు

- నేడు నామినేషన్ల పరిశీలన..13న ఉపసంహారణ
- రెండు తెలుగు రాష్ట్రాల్లో పది స్థానాలకు పోటీ
- పోటీ లేకపోవడంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం
- నామినేషన్లు వేసిన విజయశాంతి, తదితరులు
- సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్
- బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్

హైదరాబాద్/అమరావతి,మార్చి10(సాక్ష్యం): రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ

మిగతా 2 లో..



### తెలంగాణలో కచ్చితంగా

# ఉపఎన్నికలు వస్తాయ్

- అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం
- అబద్ధాలతో పాలనను సాగించలేం
- ఫార్ములా కేసులో మళ్లీ నోటీసులు వచ్చే అవకాశం
- విద్యార్థులపై దయలేని కాంగ్రెస్ ప్రభుత్వం
- రేవంత్‌రెడ్డిలో మచ్చుకైన మానవత్వం లేదు
- గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై కేటీఆర్ ఫైర్
- రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు
- ఆయన వల్లే కోవర్డుల టాపిక్ తెచ్చిన రాహుల్
- గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దాంమనుకున్నాం
- 2023లో అప్పుడు బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్



హైదరాబాద్,మార్చి10(సాక్ష్యం): అబద్ధాలతో పాలన ఎక్కువకాలం సాగించలేమని.. దానిని ప్రజలు గ్రహించినప్పుడు మూల్యం తప్పదని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు రాబోతున్నాయని తెలిపారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం నాడు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమకు ఉన్న బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. అప్పుల

మిగతా 2 లో..

## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

- దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య
- లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్



న్యూఢిల్లీ,మార్చి10(సాక్ష్యం): ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్

మిగతా 3 లో..

### ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు

# సంచలన తీర్పు

### సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష

నల్గొండ,మార్చి10(సాక్ష్యం): రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు.

మిగతా 2 లో..





# సంపాదకీయం

## విపక్షాల సమర్థతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్యయల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి..చర్చించకూడదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణన,జిఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్యాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్దికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్భాది రాష్ట్రాలకు నష్టం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడింది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెళ్లాడుతున్నారు. ఇందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. ఇది పోతేనే దేశం బాగుపడదు. అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్ములకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్ఛీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్దం కావాలి.

# 39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి..

వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# తెలంగాణలో కచ్చితంగా ఉపఎన్నికలు వస్తాయ్

మొదటిపేజీ తరువాయి..

విషయంలో సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇంకా ఎన్నేళ్లు అబద్ధాలు చెబుతారని రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల తీరు కూడా అబద్ధాలు, బుకాయింపులతోనే సాగుతుందని ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేసులో మళ్లీ తనకు నోటీసులు ఇస్తారని అభిప్రాయపడ్డారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి.. 17వ తేదీన తనకు నోటీసులు ఇస్తారని అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్ రేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అని పునరుద్ఘాటించారు. ఫార్ములా ఈ కార్ రేసుకు రూ.45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని అన్నారని కేటీఆర్ అన్నారు. మరి అందాల పోటీలకు రూ.200 ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఏం లాభం వస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ మొగోడు ఒలింపిక్స్ పెడతానంటున్నాడని.. అందుకు రూ.లక్ష కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఢిల్లీలో జంతర్ మంతర్‌లో కూర్చొని ఆమరణ దీక్ష చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు భయపడి 20 శాతం తక్కువ చేసి చెబుతున్నారని తెలిపారు. విద్యార్థుల పట్ల దయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమపాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటనపై కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడం పట్ల మండిపడ్డారు. గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలా బాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య చక్రం అనే మరో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని అన్నారు.

కళ్ల ముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా పోయిన కాంగ్రెస్ సర్కారు తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులే కాదు, రాష్ట్ర ప్రజలు కూడా అసహ్యిం చుకుంటున్నారని అననారు. ఈ దాష్టీకానికి విద్యాశాఖ మంత్రిగా విఫలమై, హోంమంత్రిగా కూడా అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు.



కేవలం 14 నెలల వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పూర్తి అసమర్థత వల్ల జరుగుతున్న ఈ వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. బాలిక మరణంపై తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తంచేస్తున్నందున ఈ దారుణంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు కనీసం మంచి భోజనం పెట్టడం కూడా చేతకాని ప్రభుత్వం చివరికి వారి ప్రాణాలను కూడా బలితీసుకోవడం సంక్షోభంలో కూరుకుపోయిన విద్యావ్యవస్థకు అద్దం పడుతోందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్థాంతరంగా రాలిపోతున్న ఈ విద్యాకుసుమాల పాపం ముఖ్యమంత్రికి తగలక మానదని అన్నారు. దయ లేని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు.

పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల

# నామినేషన్లు


మొదటిపేజీ తరువాయి..

స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల పక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది.

నామినేషన్లను పరిశీలించాక, ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎ÷-గగె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మిర్జా రియాజుల్ హసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది. ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమివీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు.

తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరపున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించనుంది. ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి





చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయశాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యంను ఆ పార్టీ ప్రకటించింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ఆయన పేరును రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.ప్రస్తుతం సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. సత్యం పేరును ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం. సీనియర్‌నేత చాడ వెంకట్‌రెడ్డి పేరునూ ప్రతిపాదించగా.. తాను పోటీలో ఉండటం లేదని ఆయన ప్రకటించారు. దీంతో సత్యం పేరును సీపీఐ రాష్ట్ర కార్యవర్గం ఖరారు చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడు స్థానంలో పోటీ చేయాల్సిందేనని సీపీఐ నల్గొండ జిల్లా నాయకత్వం పట్టుబట్టింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ కొత్తగూడెం స్థానాన్ని కేటాయించిందని వివరిస్తూ భవిష్యత్తులో వచ్చే ఎమ్మెల్సీ స్థానాన్ని ఇస్తామని నెల్లికంటి సత్యంకు పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఆ మేరకు తాజాగా ఖరారు చేశారు. 1969లో జన్మించిన నెల్లికంటి సత్యం మునుగోడు మండలం ఎల్లలగూడెం గ్రామవాసి. పొలిటికల్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆయనకు సీపీఐ ఉద్యమ నాయకుడిగా పేరుంది. 1985 నుంచి 2000 వరకు పార్టీ యువజన విభాగం ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా ఉన్నారు. 2010–2016 వరకు మునుగోడు మండల కార్యదర్శిగా, 2016 నుంచి నల్గొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శిగా, 2020 నుంచి జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. స్నేహధర్మాన్ని పాటిస్తూ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కాంగ్రెస్ కేటాయించింది. ఆ పార్టీ అగ్రనేతలు ఖర్గే, సోనియాగాంధీ.., సీఎం రేవంత్, ఉపముఖ్యమంత్రి భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు. జ

## కోదండ రామచంద్రస్వామి దేవాలయ పునర్ ప్రతిష్ట ప్రధమ వార్షికోత్సవం

కోదాడ మార్చి 10 (సాక్ష్యం)

పట్టణంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయంలో పునర్ ప్రతిష్ట ప్రధమ వార్షికోత్సవమును ఘనంగా నిర్వహించారు. సోమవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్ష కంకణ ధారణ పూజలు, అభిషేకాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, నాగుబండి రంగా, వెంపటి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య జిల్లా మహాసభ మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్, నాగుబండి







లక్ష్మణరావు, పైడిమర్రి వెంకటనారాయణ, పి నారాయణ, పందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, ఎన్ సత్యనారాయణ, ప్రసాద్, సాయి, యాద సుధాకర్ , వెంపటి ప్రసాద్, వెంపటి మధు, కందిబండ ఉపేందర్, సురేందర్, శ్రీను, మధు, బెలిదె శ్రీను పాల్గొన్నారు.

## కరాటేలో హిరణ్యకు బ్రాంజ్ మెడల్

కోదాడ మార్చి 10 (సాక్ష్యం)

హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించిన తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నందు కోదాడకు చెందిన కోఫోకన్ కరాటే క్లబ్ విద్యార్థిని ఎం హిరణ్యకి 6 సంవత్సరాల కరాటే విభాగంలో బ్రాంజ్ మెడల్ గెల్చుకుంది. నిర్వాహకులు హిరణ్యకు మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. కోచ్ ఆరే మాధవీలత, విజేత హిరణ్యలను పలువురు అభినందించారు.



## ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్దాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, అస్సోం అసెంబ్లీల ఎన్నికలు వచ్చే సంవత్సరం జరగనున్నం దున ఆయా రాష్ట్రాల ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఎన్నో అవకతవలు వెల్లువలా చోటు చేసుకున్నాయని, ఇప్పుడు అవే తప్పులు పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా పొరపాట్లు ఎందుకు జరుగుతున్నాయో ఎలెక్షన్ కమిషన్ సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మరో ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిజాయితీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపించారు. డూప్లికేట్ ఓటరు కార్డుల విషయమై అనేకసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెలుగు లోకి తెచ్చారని, దీనికి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎప్పుడూ ఒకేలా సమాధానం చెబుతోందని



ఆక్షేపించారు. కమిషన్ ఇచ్చిన సమాధానం ఎన్నికల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. తప్పుల ఓటరు జాబితాలన్నవి తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని, ఎన్నికల నిర్వహణ నిబంధనల్లో రూల్ 20 ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సరిగ్గా వ్యవహరించడం లేదని, అందువల్ల కమిషన్‌పై సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యసభలో సోమవారం జీరో అవర్‌లో ఓటర్ల జాబితాల్లోని తప్పులపై విపక్ష నాయకుడు , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చను లేవదీయడానికి ప్రయత్నించగా దానికి అనుమతి లభించలేదు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఈ సందర్భంగా చర్చకు అనుమతించక పోవడంపై వివరిస్తూ రూల్ 267 కింద డజను నోటీసులు వచ్చాయని, ఈరోజు జరగాల్సిన చర్చను పక్కన పెట్టి అత్యవసర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశాయని, కానీ అవన్నీ తిరస్కరించడమైందని పేర్కొన్నారు. దాంతో విపక్షాలు వాకౌట్ చేశాయి. ' ఓటర్ల జాబితాల నుంచి అకస్మాత్తుగా, అనవసరంగా ఓటర్లను తొలగించడం, డూప్లికేట్ ఓటరు కార్డులు, తదితర కీలకమైన అవకతవకలు మన ఎన్నికల వ్యవస్థ సమగ్రతను దెబ్బ తీస్తుంది. దీనిపై తక్షణం అప్రమత్తం కావడంతోపాటు పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఖర్గే తన ఎక్స్ పోస్టులో డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలకు ఈ భారీ ఎత్తున అక్రమాలు ప్రమాదకరంగా ఉంటున్నాయని హెచ్చరించారు. అందువల్ల పార్లమెంట్‌లో సమూలంగా చర్చ జరిగేలా చొరవ తీసుకోవడం మోడీ ప్రభుత్వానికి తప్పనిసరి అని సూచించారు. ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని పరిరక్షించడం పార్లమెంట్ కర్తవ్యంగా ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో డూప్లికేట్ ఓటరు కార్డులు ఉంటున్నాయని, ఇది ఓటరు గుర్తింపును, ఎన్నికల ప్రక్రియను తీవ్రంగా అణగదొక్కడమేనని విమర్శించారు. మహారాష్ట్రలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల మధ్య కేవలం ఆరు నెలల్లోనే అకస్మాత్తుగా కొన్ని లక్షల ఓటర్లు జబాతాల్లో చేరడాన్ని ప్రస్తావించారు. ఈ అవకతవకలను తమ పార్టీ లేవదీసిందని పేర్కొన్నారు. ఓటింగ్‌కు వినియోగించేలా ఓటరు ఫోటోలతో కూడిన జాబితాలను ఎక్స్‌సెల్ ఫార్మేట్‌లో ఉంచాలన్న తమ డిమాండ్‌కు ఎన్నికల కమిషన్ ఇంకా స్పందించలేదన్నారు.

## రాజకీయ నేతల భూకబ్జాలు

హైదరాబాద్,మార్చి10(సాక్ష్యం):

అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని, వారిపై ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. పాసు పుస్తకాలను సృష్టించి పాత లేఅవుట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు.. లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు. మొత్తం 63 ఫిర్యాదులు అందుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్.. తుర్కయంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.


**IN THE COURT OF THE FIRST 2ND ADDITIONAL DISTRICT JUDGE OF ERODE**
**E.P.No. 21 / 2021**
**O.S.No. 283/2018**

Mumthaj, Wife of Mohamed Shariff, residing at D.No.121/2 and 3, Nathakkattu Thottam, Opposite to Christjothi convent, Bhavani Main Road, Erode-5.

**.....Petitioner/Decree Holder.**

Vs.

1. Sreenivasalu, aged about 46 years, Son of Late.Kuppusamy, HIG-40, Andhrapradesh, Housing Colony, Athoni Post, Andrapradesh.
2. Balakrishnan, aged about 37 years, Son of Late.Kuppusamy, HIG-40, Andrapradesh, Housing Colony, Athoni Post, Andrapradesh.
3. Geethalakshmi, aged about 48 years, Daughter of Late.Kuppusamy, residing at HIG-40, Andrapradesh, Housing Colony, Athoni Post, Andrapradesh.

**..... Respondents 1 to 3/ Judgment Debtors 1to 3.**

**NOTICE**

Please take notice that the Petitioner/ Decree Holder has filed the above Execution petition for execution of sale deed with regarding the petition mentioned property and the said execution petition stands posted on **07-04-2025** for your appearance. You are hereby called upon in person or through your advocate on **07-04-2025 at 10 am** before the above said court, failing which you will be called and pass exparte order against you.

As per Court Order
**C. Devarajan, B.Sc., B.L.,**
**Enrolment No. M.S.25/80**
**R. Sivanantham, M.A.,B.L.,**
**Enrolment No. M.S.2940/2007**
**Advocates**
**C-38, Sampath Nagar, Erode-11, 9443147573.**


## కొండపర్తికి రాష్ట్ర గవర్నర్ రాక

### ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా అధికార యంత్రాంగం

ములుగు ప్రతినిధి మార్చి 10సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామం లో రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లు సోమవారం రాత్రి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికార యంత్రాంగంతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు




**ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్**
ఆప్‌కీ ఉమ్మీద్ కా ఖాతా
( షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ )
జోనల్ ఆఫీస్: రూపా సఫైర్, 17వ అంతస్తు, ప్లాట్ నెం.12, సెక్టార్ 18, ఎదురుగా. సంపద రైల్వే స్టేషన్, వాషి, నవీ ముంబై-400 705.
నమోదిత కార్యాలయం: ఉత్కర్ష్ టవర్, NH - 31 (ఎయిర్‌పోర్ట్ రోడ్), సెహ్మల్‌పూర్, కాజీ సరై, హర్హువా, వారణాసి, UP-221 105.

**పబ్లిక్ నోటీస్**

ఈ క్రింది రుణగ్రహీతలు బ్యాంకు నుండి పొందిన రుణ సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యారని మరియు రుణాన్ని నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారు బ్యాంకుకు అందించిన చివరి చిరునామాలో వారికి నోటీసులు జారీ చేయబడ్డాయి. ఈ నోటీసులతో పాటు, క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయబడుతున్నాయి.

| క్ర. సం. | బ్రాంచి పేరు | అకౌంట్ నం. | రుణగ్రహీత/గ్యారంటర్ (ప్రాపర్టీ యొక్క యజమాని) | ఎన్‌పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి అమౌంట్ |
|---|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 15421400000 06490 | శ్రీమతి కారంపూడి కళ్యాణి W/o. కారంపూడి కోటిలింగం (రుణగ్రహీత & తనఖాదారు), శ్రీ కారంపూడి కోటిలింగం S/o. సాంబశివరావు కారంపూడి (సహ-రుణగ్రహీత) | 03/01/2025 | ₹ 4,24,988.09/- |

**ఆస్తి/ఆస్తుల వివరణ:** ఓపెన్ ప్లాట్ D. నం. 339/1B, ప్లాట్ నం. 122A మరియు 123, V.G.T.M. ఉడా ఫైల్ నం.E1/129/2015, ఫిరంగిపురం గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఫిరంగిపురం ఉప జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రార్ జిల్లా, గుంటూరు జిల్లా (ఆంధ్రప్రదేశ్) - 522438 వద్ద ఉంది. ఆస్తి సరిహద్దులు - తూర్పు: 40 Ft.వెడల్పు రోడ్డు - 27 Ft., పడమర: ప్లాట్ నం. 88 & 89 సైట్ -27 Ft., ఉత్తరం: ప్లాట్ నెం. 123 A- 50 Ft. దక్షిణం: ప్లాట్ నెం. 122 - 50 Ft. ఉన్న స్థలం..

పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే చోట) సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది, లేని పక్షంలో నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 11/03/2025
ప్రదేశం: హైదరాబాద్

సం/-
(అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**CAN FIN HOMES LTD**
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
ఏఎస్ రావ్ నగర్ బ్రాంచి: 1-7-96/2, మొదటి అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్ట్, ఏఎస్ రావ్ నగర్, హైదరాబాద్-500062. టి.ఎస్. టెలి నం: 7625079248
రిజిష్టర్డ్ ఆఫీస్: బసవనగుడి, బెంగళూరు. 560004 Email: asraonagar@canfinhomes.com CIN No : L85110KA1987PLC008699.

**స్వాధీనం నోటీసు [నియమం 8 (1)] [స్థిరాస్తి కోసం]**

దిగువ సంతకందారు CAN ఫిన్ హోమ్స్ లి. యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు పేర్కొన్న చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు ఒప్పంద రేట్ల తదుపరి వడ్డీతో నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరిగింది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీలలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నియమం 8తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి క్రింద వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లు | ప్రాపర్టీ వివరణ | డిమాండ్ నోటీస్ తేదీ | బకాయి అమౌంట్ | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి భోగ చంద్రకళ W/o శ్రీ భోగ చంద్రశేఖర్ మరియు శ్రీమతి భోగ వైష్ణవాయి D/o శ్రీ భోగ చంద్రశేఖర్ | తెలంగాణ రాష్ట్రం, మీర్‌పేట్(V), బాలాపూర్ M, భాగ్యకళా నగర్, గ్రామకంఠం, H నం: 9-103 ఉత్తర భాగం (PTIN: 1195006357) ఓపెన్ ప్లాట్, సైట్ నం- 103లో, 60 చదరపు గజాలు లేదా 50.16 చదరపు మీటర్ల విస్తీర్ణంలో (120 చదరపు గజాలలో) 600 Sft వెడల్పు గల ప్లింత్ ఏరియా (అంటే, గ్రౌండ్ ఫ్లోర్ 400 Sft, మరియు మొదటి అంతస్తులో 200 చదరపు అడుగులు), R.C.C. రూఫ్‌తో మరియు ఉత్తరం: H నం: 9-104, దక్షిణం: H నం: 9-103 దక్షిణం పార్ట్, తూర్పు: 12 ft రోడ్డు, పడమర: H నం 9- 102/1 మరియు 9-102. | 30-12-2024 | రూ.26,44,496/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల తొంభై ఆరు మాత్రమే) మరియు దానిపై వడ్డీ . | 05/03/2025 |
| 2 | శ్రీమతి మసీద్ కరీమునిసా, W/o శ్రీ మజీద్ అబ్దుల్ రషీద్ మరియు శ్రీ షేక్ సలీం షరీఫ్ S/o శ్రీ షేక్ అష్రఫ్ అలీ | తెలంగాణ రాష్ట్రం, శేరిలింగంపల్లి (M) రంగారెడ్డి (D), నల్లగండ్ల (V), దూబే కాలనీ, ప్లాట్ నంబర్ 30, సైట్ నంబర్- 76 మరియు 77/A మరియు B లోని H నెం: 3-67/30 (PTIN: 1119964999) లో, 128 చదరపు గజాల విస్తీర్ణం, మరియు సరిహద్దులుగా ఉత్తరం: 30ft రోడ్డు, దక్షిణం: ప్లాట్ నంబర్ 30 పోర్షన్, తూర్పు: ప్లాట్ నం. 29, ప్లాట్ పడమర : 30 ft రోడ్డు. | 30-12-2024 | రూ.43,96,937/- (రూపాయలు నలభై మూడు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై ఏడు మాత్రమే) మరియు దానిపై వడ్డీ. | 04/03/2025 |

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆకర్షించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జీకి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేది: 10/03/2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, Can ఫిన్ హోమ్స్ లి.



**CAN FIN HOMES LTD**
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
ఏఎస్ రావ్ నగర్ బ్రాంచి: 1-7-96/2, మొదటి అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్ట్, ఏఎస్ రావ్ నగర్, హైదరాబాద్-500062. టి.ఎస్. టెలి నం: 7625079248
రిజిష్టర్డ్ ఆఫీస్: బసవనగుడి, బెంగళూరు. 560004 Email: asraonagar@canfinhomes.com CIN No : L85110KA1987PLC008699.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, Can Fin Homes Ltd యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు.
**రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ | డిమాండ్ నోటీసు తేదీ |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ కంపల్లి శ్రీనివాస్ S/o కంపల్లి మలయ్య హౌస్ నెం 11-160/180, Sy నెం 731 పార్ట్, బాబు జగ్జీవన్‌రామ్ నగర్, మల్కాజ్‌గిరి గ్రామం మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం, మేడ్చల్ GHMC మల్కాజిగిరి జిల్లా. 2.శ్రీమతి కంపల్లి రాజశ్రీ D/o నరసింహ కోటేశ్వర్ హౌస్ నెం 11- 160/180,Sy నెం 731 భాగం, బాబు జగ్జీవన్‌రామ్ నగర్, GHMC పరిధిలోని మల్కాజ్‌గిరి గ్రామం, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా | మొత్తం బకాయిలు: రూ.25,70,607/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల డెబ్బై వేల ఆరు వందల ఏడు మాత్రమే) 04-03-2025 నాటికి | మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ మరియు మండల పరిధిలోని బాబు జగ్జీవన్‌రామ్ నగర్ 11-180/180 నంబర్ కలిగిన నివాస గృహం,Syనెం. 731 (భాగం) లో 80 చదరపు గజాలు లేదా 66.88 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, మొత్తం మరియు సరిహద్దుగా ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం : 10 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు : ఇంటి నెం. 11-160/181, పడమర : ఇంటి నెం. 11-160/179. | 28-02-2025 | 04-03-2025 |
| 2 | 1. శ్రీ. కడంగోడ్ వెంకట నరేష్ శర్మ S/o కడంగోడ్ నారాయణ్ వెంకట సుబ్రమణ్యం ప్లాట్ నెం E/299 పశ్చిమ భాగంలో Sy no 12 13 19 20 21 సాలార్‌జంగ్ కంచ విలేజ్, మేడిపల్లిలో , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ 2. శ్రీమతి కడంగోడ్ నరేష్ అనంత D/o శివరామయ్య ప్లాట్ నెం E/299 పశ్చిమ భాగంలో Sy no 12 13 19 20 21 సాలార్‌జంగ్ కంచ గ్రామం, మేడిపల్లి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణా | మొత్తం బకాయిలు: రూ.21,60,072/- (రూపాయలు ఇరవై ఒక లక్ష అరవై వేల డెబ్బై రెండు మాత్రమే) 04-03-2025 నాటికి | అదంతా ఓపెన్ ప్లాట్ నెం E/299 వెస్టర్న్ పార్ట్, Sy నెం 12 13 19 20 మరియు 21 లో 160 చదరపు గజాలు లేదా 133.7 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, సాలార్జంగ్ కాంచా గ్రామంలో, పీర్జాదిగూడ మునిసిపాలిటీ కింద, మేడిపల్లి మండలం, mm జిల్లా SRO నారపల్లి మరియు సరిహద్దుగా ఉత్తరం: ప్లాట్ నెం E/298, దక్షిణం: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం E/299 తూర్పు భాగం, పడమర: ప్లాట్ నెం E/258 | 28-02-2025 | 04-03-2025 |
| 3 | 1. శ్రీ భుక్య రమేష్ S/o భుక్య దేవ్‌సింగ్ సైట్ నెం. 44లో ప్లాట్ నెం. 135 పశ్చిమ భాగంలో ఇల్లు, చెంగిచెర్ల గ్రామంలో మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ-501301 2. భుక్య కమల W/o భుక్య రమేష్ తో దివంగత చట్టపరమైన వారసులందరూ, సైట్ నెం. 135 పశ్చిమ భాగంలోని ఇంట్లో నివసిస్తున్నారు, సైట్ నెం. 44లో, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ-501301 వద్ద ఉంది. | మొత్తం బకాయిలు: 1)లోన్ నంబర్: 248201000886 : రూ.25,90,386/- ( రూపాయలు ఇరవై ఐదు లక్షలు తొంభై వేల మూడు వందల ఎనభైఆరు మాత్రమే) 2) లోన్ నంబర్: 248205000237 : రూ.9,88,179/- ( రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఒక వంద డెబ్బై తొమ్మిది మాత్రమే) 04-03-2025 నాటికి | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రామంలో, Sy లో నెం. 44, ప్లాట్ నంబర్ 135 పశ్చిమ భాగంలో 100 చదరపు గజాల విస్తీర్ణంలో, (196 చదరపు గజాలలో), 600Sft ప్లింత్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులో 600 Sft ప్లింత్ ఏరియా, మొత్తం ప్లింత్ ఏరియా 1200 Sft RCC., (g+1), కొత్తగా నిర్మించిన ఇల్లు, మరియు సరిహద్దుగా ఉత్తరం: 25'-0 వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 136, తూర్పు తూర్పు: ప్లాట్ నెం 135 తూర్పు భాగం, పడమర: ప్లాట్ నెం 134. | 28-02-2025 | 04-03-2025 |
| 4 | రుణగ్రహీత: 1. శ్రీమతి అనంతోజు స్నేహ W/o శ్రీ ఎస్. నరేష్ గౌడ్ ఫ్లాట్ నెం. 201, 2వ అంతస్తు, సిరి రెసిడెన్సీ, శ్రీనివాస కాలనీ, బోడుప్పల్, తెలంగాణ, 500092. సహ-రుణగ్రహీత: 2 .శ్రీ.ఎస్.నరేష్ గౌడ్ S/o శ్రీ S.తిరుపతి గౌడ్ ఫ్లాట్ నెం-201, 2వ అంతస్తు, సిరి రెసిడెన్సీ, శ్రీనివాస కాలనీ, బోడుప్పల్, తెలంగాణ, 500092. | మొత్తం బకాయిలు: రూ.36,89,769/- ( రూపాయలు ముప్పై ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల అరవై తొమ్మిది మాత్రమే) 04-03-2025 నాటికి | తెలంగాణాలోని బోడుప్పల్ గ్రామం మరియు మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, శ్రీనివాస కాలనీ, ప్లాట్ నెం .48లో, సర్వే నెం .199లోని, వార్డు నెం .10, బ్లాక్ 8, ఫ్లాట్ నెం 201, H నెం 8-48/9/1/201/A/1, PTIN నెం 11970289-52, 2వ అంతస్తు, సిరి రెసిడెన్సీ, 1614 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం, సాధారణ ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో పాటు, 37.83 చదరపు గజాలు లేదా 31.62 చదరపు మీటర్ల (600 చదరపు గజాలలో) మరియు దీని సరిహద్దులు: - **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: మెట్లు మరియు 7 అడుగుల కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై, **భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం 49, తూర్పు: 30 అడుగుల రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం 59 | 28-02-2025 | 04-03-2025 |
| 5 | 1.శ్రీ శివ కుమార్ S/o సత్యనారాయణ బాస్పల్లి హౌస్ నెం 10-3-5116, ప్లాట్ నెం 57, Sy No 397 398 399 రాంపల్లి గ్రామం, నాగారం మునిసిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-501301. 2.శ్రీమతి శృతి కుమారి గురుజ D/o అశోక్ కుమార్ గురుజ హౌస్ నెం 10-3-5116, ప్లాట్ నెం 57, సై నెం 397 398 399 రాంపల్లి గ్రామం, నాగారం మునిసిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-501301. | మొత్తం బకాయిలు: రూ.12,36,162/- (రూపాయలు పన్నెండు లక్షల ముప్పై ఆరు వేల ఒక నూట అరవై రెండు మాత్రమే) 04-03-2025 నాటికి | రాంపల్లి గ్రామం మరియు గ్రామపంచాయత్, కీసర మండల్, రంగారెడ్డి జిల్లా, SRO కీసర, Sy. no. 397 398 399లో, ప్లాట్ నెం. 57లో వెస్ట్ పార్ట్ 108 చదరపు గజాలు లేదా 90.28 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 838 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా ఉన్న సెమీ ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఇండిపెండెంట్ ఇల్లు, సరిహద్దు: ఉత్తరం:30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 58, తూర్పు: ప్లాట్ నెం. 57 తూర్పు భాగం, పడమర: ప్లాట్ నెం. 59. | 28-02-2025 | 04-03-2025 |
| 6 | 1.శ్రీ రాజేష్ వెలిశోజు S/o వెలిశోజు నర్సయ్య నివాస గృహం బేరింగ్ నెం 04-068, విస్తీర్ణం 50 చగరపు గజాలు, కుత్బుల్లాపూర్ గ్రామంలో, కుత్బుల్లాపూర్ మండలం, తెలంగాణ రాష్ట్రం 2. శ్రీమతి. వెలిశోజు లావణ్య D/o ఉమ్మడి రాజయ్య రెసిడెన్షియల్ హౌస్ బేరింగ్ నెం 04-068, విస్తీర్ణం 50 చగరపు గజాలు, కుత్బుల్లాపూర్ గ్రామంలో, కుత్బుల్లాపూర్ మండలం, తెలంగాణ రాష్ట్రం | మొత్తం బకాయిలు: రూ. 20,48,408/- (రూపాయలు ఇరవై లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల ఎనిమిది మాత్రమే) 04-03-2025 నాటికి | కుత్బుల్లాపూర్ మండలంలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉంది, GHMC పరిమితుల్లో, MM జిల్లా T.s. సెమీ ఫినిష్డ్ ఇండిపెండెంట్ కొత్తగా నిర్మించిన నివాస గృహం నం. 04-068 (పిటిన్ నం. 1150500686), గ్రౌండ్ ఫ్లోర్ 450 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా, 50 చదరపు గజాలు లేదా 41.80 చదరపు మీటర్లు (100 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్లలో) సరిహద్దుగా ఉత్తరం:H.no 04-068లో అనుబంధంగా ఉన్న ల్యాండ్, దక్షిణం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 25 అడుగులు వెడల్పాటి రోడ్డు, పశ్చిమం: H.no 04-068లో అనుబంధంగా ఉన్న ల్యాండ్ | 28-02-2025 | 04-03-2025 |
| 7 | 1. శ్రీ కొంగ బాలకృష్ణ తండ్రి కొంగ బాలనర్సింహా ఇం.నం. 4-55, అలియాబాద్, షామీర్‌పేట్, హైదరాబాద్ తెలంగాణ 500070 2. శ్రీ కొంగ జ్యోతి భర్త కొంగ బాలకృష్ణ ఇం.నం. 4-55, అలియాబాద్, షామీర్‌పేట్, హైదరాబాద్ తెలంగాణ 500070 | మొత్తం బకాయి: రూ. 15,85,770/- (రూపాయలు పదిహేను లక్షల ఎనభై ఐదు వేల ఏడు వందల డెబ్బై మాత్రమే) 04-03-2025 నాటికి | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, షామీర్‌పేట్ మండలం, అలియాబాద్ గ్రామం మరియు గ్రామపంచాయత్ వద్ద ఉన్న సైట్ నెం. 356/a/a/1లోని 242.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లేస్ యొక్క భాగం మరియు పార్సిల్ ఉత్తరం: 6 అడుగుల వెడల్పు గల రోడ్డు దక్షిణం: కె. రాములు ఇల్లు తూర్పు: కె. నాగులు ఇల్లు పశ్చిమం: 10 అడుగుల వెడల్పు గల రోడ్డు సరిహద్దులుగా ఉంది. | 28-02-2025 | 04-03-2025 |

* పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనపైకి రుణగ్రహీతలు/హామీదారుల దృష్టిని తేవడం జరిగింది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయంతో సంబంధం లేకుండా.

తేది: 10/03/2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, Can ఫిన్ హోమ్స్ లి.

# ఎండిపోయిన పంటకు నష్టపరిహారం చెల్లించాలి



**సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా డిస్టిక్ బ్యూరో:** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్న రామన్ చర్ల గ్రామంలో రైతుల ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రైతుల ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి. జిల్లాలో వెంటనే వ్యవసాయ అధికారుల ద్వారా ఎండిపోయిన పంటలను సర్వే నిర్వహించాలి... తక్షణం జిల్లాలోని చెరువుకుంటలను దేవాదుల నీటి ద్వారా నింపాలి పెండింగ్లో ఉన్న దేవాదుల ప్రాజెక్టు పనులను పూర్తిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మెదక్ నియోజక వర్గంలో...

*** 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు**



**మెదక్ జిల్లా ప్రతినిధి 10 మార్చ్ సాక్ష్యం:** అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ భవన నిర్మాణం కోసం 20-25 ఎకరాల భూ సేకరణకు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మెదక్ నియోజక వర్గంలో 200 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కోసం దాదాపు 200 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క భవన నిర్మాణంను 20-25 ఎకరాల స్థలంలో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 20-25 ఎకరాల స్థలం కోసం జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ డెవలప్ మెంట్స్ ఎంతగానో ఉపయోగకరం అని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్స్ వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

# మహిళ లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే: నీలం మధు ముదిరాజ్..

*** సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నీలం..**




**మెదక్ జిల్లా ప్రతినిధి 10 మార్చ్ సాక్ష్యం:** విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోని ఎంఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు.ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు.ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

# సదాశివపేట ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ కంపెనీలో ఎన్నికల నిర్వహించాలి



**సాక్ష్యం న్యూస్, సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ కంపెనీలో ఎన్నికలు నిర్వహించాలనిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల శేఖర్ కోరారు. సోమవారం సంగారెడ్డి లో డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్ రెడ్డికి కేపిఎస్ అధ్యక్షుడు కొత్త గొల్ల శేఖర్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శంకరప్ప లు ఎం ఆర్ ఎఫ్ మెదక్ ప్లాంట్ కంపెనీ లో ఎన్నికలు నిర్వహించాలని వినతి పత్రం అందజేశారు. ఈనెల 28వ తేదీతో ప్రస్తుత యూనియన్ పదవి కాలం ముగుస్తుందని వెంటనే కంపెనీలో కార్మిక శాఖ ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. యూనియన్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# శివంపేట మండలంలో జిన్నారం పెద్ద గోని ప్రసాద్ గౌడ్ చేసిన సేవలు ఇప్పటికీ ఎప్పటికీ మర్చిపోలేనివి.!

*** హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్.!!**

**సాక్ష్యంన్యూస్,శివంపేట:** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ జిన్నారం పెద్ద గోని ప్రసాద్ గౌడ్ 20వ వర్ధంతి సందర్భంగా గూడూరు గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. అందులో భాగంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ గూడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో ప్రసాద్ చేసిన సేవలు ఇప్పటికీ ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. ప్రసాద్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్స్, మరియు వృద్ధులకు పింఛన్లు, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయంలు ట్రస్టు ద్వారా అందజేస్తున్నామని వీటితోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామం మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, చిన్న, కొంతన్ పల్లి సత్యనారాయణ గౌడ్, కమలయ్య గారి అర్జున్, బ్యాగరిసురేష్, మరియు గూడూరు గ్రామస్తులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సుమన్ టీవీ యూట్యూబర్స్ పై తిరగబడ్డ ఏజెన్సీ గిరిజన రైతులు

# వసూళ్లకు పాల్పడుతున్న యూట్యూబర్స్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏజెన్సీ ఆదివాసి గిరిజన రైతుల కొరకు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు కల్పించడం జరిగింది. తాజాగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ ప్రత్యేక అనుమతులలో హక్కు పత్రం ఉన్న భూముల్లో బోర్లు గానీ, అట్టి భూముల్లో బావులు తీసుకోవచ్చని, రైతుల తో దరఖాస్తులు తీసుకొని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత రైతుకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ఇదంతా బాగానే ఉంది కానీ సుమన్ టీవీ అనే ఒక ప్రమోషనల్ యూట్యూబ్ ఛానల్ తో కొత్తగూడ మండలం సాధిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకట్, నర్సంపేట కు చెందిన ఇమ్రాన్ లు ఈ ప్రమోషనల్ ఛానల్ తో ఏజెన్సీలో ఎక్కడ బోర్ ఏసినా, ఎక్కడ బావి తీసిన వెంటనే వెళ్లి ఆ వాహనాన్ని ఆపి డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బోరబండ్ల యజమానులు దగ్గర, జెసిబి యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ మీ బండ్లను సీజ్ చేపిస్తాం.మేము తలుచుకుంటే మీ బండ్లు నడవవు అని సంబంధిత వాహన యజమానులపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలువురు తెలిపారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కొంత మంది గిరిజన రైతులు వారికి ఉన్నటువంటి హక్కు పత్రం ఉన్న భూముల్లో సాగు నీరు కొరకు బావి త్రవ్వుచుండగా ఆ ప్రదేశానికి సుమన్ టీవీ యూట్యుబర్ర్ అని నర్సంపేటకు చెందిన ఇమ్రాన్ అనే వ్యక్తి మీకు అనుమతి ఉందా?ఎవరి అనుమతి తీసుకున్నారు? మీకు ఎలా అనుమతిస్తారు? అని రైతులతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే సంబంధిత రైతు మేము ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఆదివాసి గిరిజన రైతులం, నేను గతంలో ఆరో ఎఫ్ ఆర్ చైర్మన్ గా పనిచేసిన, గత 40 ఏళ్ల నుండి నేను సాగు చేసుకుంటున్న భూమిలో భావి తీసుకోవడానికి సుమన్ టీవీ వారి అనుమతి తీసుకోవాలా ? అని సుమన్ టీవీ యూట్యూబర్ ను సంబంధిత రైతు నిలదీశాడు.తదనంతరం సుమన్ టీవీ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి పేరుతో చెలామణి అవుతున్న కొత్తగూడ మండలం సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకట్ అనే యూట్యూబర్ బావులు తీసుకుంటుంటే అవగాహన లేకుండా అడ్డంగా లోగోలు పెట్టి, రైతులతో చర్చించకుండా, వాస్త , అవాస్తవాలను తెలుసుకోకుండా, ఏజెన్సీ ఆదివాసి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ కాలం వెలదీస్తున్నడని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇదిలా ఉంటే ఉమ్మడి రాష్ట్రంలోనే సుమన్ టివి అనే ఒక యూట్యూబ్ ప్రమోషనల్ ఛానల్ ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నమైనచోట వార్త రూపంలో ప్రదర్శించిన దాఖలాలు లేవు.అలాంటిది ఏజెన్సీ ప్రాంతం కొత్తగూడలో మాత్రం మెయిన్ స్ట్రీ మీడియా న్యూస్ ఛానల్ లకు పైబడి, రైతుల పై వ్యతిరేకంగా వార్తలను రాస్తూ ఏజెన్సీ రైతాంగానికి భయభ్రాంతులను గురి చేస్తూ ఒక యూట్యూబ్ ఛానల్ పేరుతో అడ్డగోలు వార్తలు రాస్తూ ఉన్న పరిస్థితి.మరి ఈ సుమన్ టీవీ ఛానల్ ఏదైనా కేబుల్లో గాని శాటిలైట్ లో గాని ఎయిర్టెల్, డిష్ టీవీ వంటి చానల్లో కూడా ఈ వార్తలు ప్రచురించబడవు. కేవలం ఒక వాట్సాప్ అనే సాంకేతిక పరిజ్ఞానం అడ్డగా ఎంచుకొని తాను తీసిన వీడియో లను,తనే మార్ఫింగ్ చేసి వీడియో లను వార్తలు రూపకంగా ప్రదర్శిస్తు నన్ను అడిగే వారు ఎవరూ లేరని ఈజీ మనీకి అలవాటు పడిన పరిస్థితి ఈరోజు ఏజెన్సీలో దాపరిచింది. సుమన్ టీవీ అనేది ఒక పేడ్ (డబ్బులు తీసుకునే ఛానల్) ఆర్టికల్ ప్రమోషనల్ ఛానల్ కానీ ఏజెన్సీలో ఈ ఛానల్ పేరుతో రైతులు బోరు వేసుకున్న, బావి తీసుకున్న వెంటనే ఈ సుమన్ టీవీ లోగో ఆ రైతు పొలంలో ప్రత్యక్షమవుతోంది.ఎందయ్యా అంటే ఈ బోర్ బండి ఎవరిది, ఈ జెసిబి ఎవరిది ఆ ఓనర్ నెంబర్ మాకు ఇవ్వండి అని రైతులను ఇబ్బందుల గురిచేస్తున్నటువంటి పరిస్థితి ఏజెన్సీలో కలకలం రేపుతుంది. డబ్బులు సంపాదించడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక యూట్యూబ్ ఛానల్ పేరుతో మీడియా ముసుగులో ఇటు రైతులను ఇబ్బందుల గురిచేస్తూ జర్నలిజం యొక్క విలువలను పూర్తిగా నాశనం చేస్తూ జర్నలిజం లాంటి పవిత్రమైన వృత్తికి కళంకం సృష్టిస్తున్నటువంటి ఈ చీడపురుగులపై పాలక వర్గాలు ,మేధావి వర్గాలు, ప్రజలే గుణపాఠం చెప్పాలని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆపదలో ఆదుకునే దేవుడు వీరభద్రుడు

**చూడచక్కని ఆధ్యాత్మిక క్షేత్రం**
**బొంతపల్లి వీరభద్ర దేవాలయం...**



**మెదక్ జిల్లా ప్రతినిధి 10 మార్చ్ సాక్ష్యం:** నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయండి.. నీలం మధు ముదిరాజ్.. బొంతపల్లి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న నీలం మధు ... తనను నమ్ముకున్న భక్తులకు ఆపదలో ఆదుకునే దేవుడు బొంతపల్లి వీరభద్ర స్వామి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి టీజిఐఐసి చైర్మన్,సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో చూడ చక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అన్నారు. ఇక్కడ భక్తులు ఏదైనా కోరికలు కోరుకుంటే స్వామి వారి అనుగ్రహంతో వెంటనే వారి కోరికలు ఫలిస్తాయని ప్రజలు నమ్ముతారని తెలిపారు. అంతటి మహత్తు గల దేవాలయ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దేవాలయ కమిటీకి తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అందరం కలిసికట్టుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలో పాలుపంచుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,నాయకులు చంద్రారెడ్డి , తిరుమలవాస్,గారెల మల్లేష్, తుడుమ్ శ్రీనివాస్,భిక్షపతి రెడ్డి,అలెటి శ్రీనివాస్,నర్సింలు, వీరేష్, నాగరాజు, సుంకరబోయిన మహేష్,భిక్షపతి,గుడి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.


# సిరిసిల్లలో బీసీ సాధికారత సంఘం కార్యాలయం ప్రారంభించిన పొలాస నరేందర్



*బీసీ సాధికారిత సంఘం
బలోపేతానికై కమిటీల ఏర్పాటు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, సాక్ష్యం న్యూస్:** బీసీ సాధికారిత సంఘం పక్షాన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు. సమావేశం కంటే ముందుగా సంఘం కార్యాలయాన్ని నరేందర్ ప్రారంభించారు, నూతన కమిటీలను ఉద్దేశించి పొలాస నరేందర్ గారు మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య మాట్లాడుతూ బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని బాలయ్య కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జే శివరామ్ లు మాట్లాడుతూ నిరుద్యోగ బిసి యువతకు ఉద్యోగాలు ఇతర ఉపాధి అవకాశాలు విద్యలో పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్లు ఫీజు రీయంబర్స్మెంట్ వంటి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంక్షేమం కొరకు బీసీ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని అన్ని రంగాలలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ మరియు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్ మరియు బీసీ నేత కందుకూరి రామ గౌడ్ నూతనంగా ఎన్నిక కాబడ్డ పట్టణ గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుజ్జేశివరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి, యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్ వెల్దండి సాయి కృష్ణ మరియు మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల కావ్య కొత్వాల్ ప్రమీల , ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ, మరియు కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు



షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్
షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

**బ్యూరో చీఫ్ వరంగల్ మార్చ్ 10:** వరంగల్ కమీషనరేట్ సి పి ఆదేశాల మేరకుషీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్ పట్టణం లోని కాకతియ పారామెడికల్ కాలేజీ లో షీ టీమ్స్ డ్రగ్స్ సైబర్ నేరాలపైన షీ టీమ్స్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదిషీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ షీ టీమ్స్ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలి పారు.ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోస గాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దుఅన్నారు బ్యాంక్ ఖాతా ఏటిఎం కార్డ్ వివరాలు ఒటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దుని చెప్పారు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని తెలిపారు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేవేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వలని తెలిపారు మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారువ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నా రు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారుయువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు పుట్టినతేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారుసామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం నందు కాక తియ పారామెడికల్ కళాశాల సిబ్బంది, షీ టీమ్స్ ఎస్ఐ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ ఉపాధ్యాయునిలు, 300 సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సిపిగా భాద్యతను స్వీకరించిన సాయి చైతన్య


**సాక్ష్యం న్యూస్, ఆర్మూర్ :** నిజామాబాద్ జిల్లా నూతన కమిషనర్ గా సోమవారం సాయి చైతన్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నత అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతామని సిపి సాయి చైతన్య స్పష్టంగా తెలిపారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, గంజాయి, మట్కా, నియంత్రణకు కఠినంగా వ్యవహరిస్తామని ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలు సరిహద్దు కావడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సైబర్ నేరాలు ప్రస్తుతం పల్లె ప్రాంతాల్లో ఎక్కువ జరుగుతున్నాయని,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. వాటిపై ఒక బృందంగా ఏర్పడి ప్రత్యేక దృష్టి సాధిస్తామని అన్నారు. లా అండ్ ఆర్డర్ పై వెనక్కి తగ్గేదే లేదని అన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చూస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న డయల్ వంద కు కాల్ చేయాలని ఆయన కోరారు.

# సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాలలో జాబ్ మేళా




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాలలో జాబు మేళ టి ఎస్ కే ఆద్వర్యం లో నిర్వహించిన జాబ్ డ్రైవ్ నందు 66 మంది హాజరవగా 12 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారు.ఎమ్మెస్ ఫార్మా మరియు ఎన్ ఎక్స్ టీవీ నిర్వహించిన జాబ్ డ్రైవ్ నందు ఎగ్జిట్ వి ట్రైన్ కొరకు యు జి మరియు పీజీ విద్యార్థిని విద్యార్థులు 66 మంది హాజరవగ అందులో 12 మంది ఎన్నిక అవ్వడం జరిగింది.ఈ జాబ్ డ్రైవ్ కు ఎమ్మెస్ ఎన్ ఫార్మా నుంచి శ్రీనివాస్, హెచ్ఆర్ ఎన్ఎస్ఎన్ పరమ మరియు ఎన్ఎక్టి డబ్ల్యు ఏ వి నుంచి పృధ్వీ రాజ్ హెచ్ ఆర్ హాజరు అయ్యారు.ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ డా కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ అభినందించారు.ఈ కార్యక్రమములో టి ఎస్ కే ఎస్ సికోఆర్డినేటర్ డా సుచిత్ర సింగ్ ఐక్యవేసికోఆర్డినేటర్ డా వివి మల్హా, జెమిస్ట్రీ హెడ్ డా వల్లి సౌభాగ్యం పాల్గొన్నారు.

# 17న శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయప్రథమ వార్షికోత్సవం వేడుకకు దేశ్ పాండే



**సాక్ష్యం న్యూస్, సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ని శ్రీ కృష్ణ నగర్ కాలనీ లో శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేశ్వర్ రావు దేశ్ పాండే ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆహ్వానించినవారు.నెమలికొండ వేణుమాధవ్ గుండు రవి సంగం రాములు బస శేఖర్ కళ్యాణ్ రాజు ఆలయ కమిటీ సభ్యులు కాలినివాసులు తదితరులు పాలుగొన్నారు.

# ప్రజలు మెచ్చిన నాయకుడు జిన్నారం పెద్దగోని ప్రసాద్ గౌడ్!



**ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ !!**

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఉన్నారం పెద్ద గొని ప్రసాద్ గౌడ్ మేజర్ గ్రామపంచాయతీ శివంపేట మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గూడూరు గ్రామం వాస్తవ్యులు మార్చి 10వ తారీఖున 2004 రోజున క్యాన్సర్ తో బాధపడుతు, చికిత్స పొందుతు జస్ లోక్ ఆస్పత్రి బాంబేలో చివరి శ్వాస విడిచారు. జిన్నారం పెద్దగోని ప్రసాద్ ఒక మధ్య తరగతి కుటుంబానికి చెంది కూడా తన ఆర్థిక పరిస్థితులు తన మనుగడకే ఇబ్బందికరంగా ఉన్నా కూడా నిరంతరం ప్రజాసేవకు అంకితమై శివంపేట మండలంలోని గ్రామ గ్రామాల ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తాను మొట్టమొదటి సారిగా మేజర్ శివంపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ గా వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన మహానుభావుడు. శివంపేట గ్రామంలో మంచినీటి కారణంగా మహిళలు ఒక కిలోమీటర్ వరకు ప్రయాణించి మంచినీళ్లు తెచ్చుకున్న రోజుల్లో మొట్టమొదటి ప్రాధాన్యత త్రాగే నీళ్లకు ఇచ్చి శివంపేట గ్రామంలో బోర్వెల్ ఏలాంటి, వాటర్ ట్యాంకు నిర్మించి ఒక్క సంవత్సరంలోనే శివంపేట గ్రామంలోని ప్రజలందరి దహోర్తిని తీర్చిన మహనీయుడు. మీకు తెలుసు ఆ రోజుల్లో మహిళలు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో రాత్రిపూట వాటర్ ట్యాంక్ వద్దనే నిద్రించేవారు. అలాంటి ప్రజాప్రతినిధులు చాలా అరుదు. ఒకవైపు రోడ్ల విస్తరణ మరోవైపు విద్యుత్ శక్తి అభివృద్ధిలో తన వంతు కృషిచేసి విజయాన్ని సాధించారు. ప్రతి తాండాకు రోడ్ల నిర్మాణము చేస్తూ ప్రతి తాండాలో ట్రాన్స్ఫార్మర్లను బిగించడం జరిగినది. ప్రతి తండాల్లో ప్రాథమిక పాఠశాల భవనాలను ప్రసాద్ హయాంలోనే నిర్మించడం జరిగింది గిరిజన మహిళలకు గిరిజనులకు, అండదండగా ఉ ంటూ వారి అవసరమైన వ్యవసాయ సంబంధమైన ప్రభుత్వం నుండి అందే అన్ని సహకారాలుత అందేటట్లుగా చూశారు. ప్రతి గ్రామంలో బోర్వెల్ వేయించారు. గూడూరు శివంపేట గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఒకవైపు వైద్యాలయాలు, రెండవ వైపు పాఠశాలలు అభివృద్ధి చేశారు. యువకులకు ప్రోత్సాహాన్ని అందించారు. విద్యార్థులు యువకులు క్రీడలలో రాణించేలా చర్యలు తీసుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామ గ్రామాల్లో ప్రసాద్ చేసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ఒక ఉదాహరణ చెప్తాను ప్రసాద్ పెళ్లి జరిగే సమయంలోనే తాను నివసిస్తున్న గదికి కలుపులు లేనందువల్ల, గ్రామపంచాయతీ -వద ఉన్న తలుపులు తెచ్చి బిగించమని నేను సలహా ఇస్తే లేదన్న ప్రజల ఆస్తిని ఆశించకూడదు అనగా, మా సొంత డబ్బులతో తలుపులు చేయించడం జది. తాను బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నా తన ఆరోగ్యాన్ని కూడా టెక్కచేయకుండా తనకు మందుల గురించి ఇచ్చిన డబ్బులు కూడా ప్రజాసేవకు వెచ్చించేవారు. తనకు ఒక షర్టు కుట్టించుకోవాలన్న ఇబ్బందికరంగా ఉండేది. అట్టి పరిస్థితుల్లో పెళ్లి అయిన ఒక మాసంలోనే క్యాన్సర్ బయటపడి సేనా కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. శిపంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణము. ట్రాన్స్ఫార్మర్ల నిర్మాణము, పోస్ట్ ఆఫీస్, బైబ్రరీలు రోడ్లు ప్రశుశాలలు వైద్యశాలను తన స్వశక్తితో ప్రభుత్వం నుండి రావలసిన నిధులను సేకరించి అభివృద్ధి పరిచారు. ఈ ప్రాంతంలో ఈరోజు హై టెన్షన్ లైన్ ఒదంటే అది ప్రసాద్ యొక్క అవిరళ కృషి అనాడు కల్వకుంట్ల చంద్రశేఖర్ గారు విద్యుత్ శాఖ మంత్రిగా ఈ ప్రాంతం నుంచి ప్రయాణిస్తున్నప్పుడు రాస్తారోకో చేసి వారికి నివేదించి, అప్పటికప్పుడు ఎస్టీ లైన్ వేయించి రైతులు తమ వ్యవసాయానికి సరిపోయేలా విద్యుశక్తిని అందించడానికి కృషి చేశారు. ప్రసాద్ పరమపదించిన వెంటనే ఒక న్యాయవాదిగా ప్రసాద్ కుటుంబానికి పెద్ద సోదరునిగా ఎంతో వేదనకు గురై ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ప్రజాక్షేమమే ఉద్దేశంతో 2004లో ఉన్నారం పెద్ద గొని ప్రసాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించడం జరిగింది. ఆ రోజు నుండి నేటి వరకు నిరంతరంగా మా చేతనైనంతవరకు మాకు తోచిన విధంగా ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నాము. మేము చేసే కార్యక్రమాలు నిస్వార్థంగా రాజకీయాలకు అతీతంగా చేస్తున్న కార్యక్రమాలు మాలో మా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ మా సొంత మేనల్లుడు వై రమలు గౌడ్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినప్పటి నుండి నా వెంట ఉండి సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చారు. రమణ గౌడ్ ఒక పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రసాద్ ట్రస్ట్ చేసి కార్యక్రమాలకు రాజకీయ వ్యవహారాలకు ఏలాంటి సంబంధం లేదు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించవలసిందిగా తెలియజేస్తున్నాను. ప్రసాద్ సేవా కార్యక్రమంలో భాగంగా 100 కార్యక్రమాలు చేసాము అవన్నీ ఇక్కడ వివరించలేను. ముఖ్యంగా పాఠశాలల అభివృద్ధి, చెంది గ్రామంలో పరిశుద్ధ మంచినీటి ప్లాంట్ నిర్మాణం. గూడూరు శివంపేట పోతులబొగుడ గ్రామాలకు రెండుసార్లు డస్ట్ బిన్స్ అందించడం, వివిధ గ్రామపంచాయతీలో మొక్కలు నాటడం జరిగినది, శివంపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో మొక్కలు నాటి ట్రీగార్డులు బిగించి సంరక్షించినందువల్ల ఈనాడు మొక్కలు పెరిగి ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రసాద్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు రెండు లక్షలు వెచించి మూడు గదుల నిర్మాణం చేయడం జరిగింది. ఆ విషయం మీకు తెలుసు. హై స్కూల్లో 8వ తరగతి 9వ తరగతి పిల్లలకు స్టీల్ బెంచీలు అందించడం జరిగినది. న్యూలుకు మైక్ సెట్ ని కూడా అందించాం. ప్రతి సంవత్సరము విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండే స్కాలర్షిప్లై ఇవ్వడము నోట్ బుక్ ల పంపిణీ స్కూల్ బ్యాగుల పంపిణీ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాం శివ్వం పేట హైస్కూల్లో మండల స్థాయిలో గల పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 40 మందికి ఒకేసారి ప్రోత్సాహకాలు అందించిన విషయం మీరు అందరికీ తెలుసు, జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ తరపున మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి మండల స్థాయి ప్రజలకు 20 మంది నిపుణుల డాక్టర్ ద్వారా ఉచిత సేవలు అందించి ఉచిత మందులు ఇవ్వడం జరిగినది. గూడూరు గ్రామంలో మూడు రోజులు నిరంతర నేత్ర శిబిరము నిర్వహించి శివంపేట గూడూరు గ్రామ ప్రజలకు నేత్ర శిక్షతో పాటు ఉచిత కళ్ళద్దాలు అందించిన విషయం మీకు తెలుసు, శివంపేట గూడూరు గ్రామంలో పలుసార్లు దుప్పట్ల పంపిణీ చేశాం. నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నాం. గూడూరు గ్రామంలో ఎన్నోసార్లు వృద్ధులైన వారికి వస్త్రాలు అందజేశాం. పండుగ సమయంలో ముస్లిం సోదరులకు పండుగకు సరి పడే సరుకులు అందించాం. మరియు నూతన వస్త్రాలు కూడా అందించడం జరిగింది. రకరకాల వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి కూడా మా వంతు సహకారం అందించాం. ఎన్నోసార్లు గూడూరు గ్రామంలో గృహిణులకు మహిళలకు బహుమతులను అందజేశాం. కస్తూర్బా స్కూలును దత్తత తీసుకోని పాఠశాలలో సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించాం. సోలార్ ఫెనిషింగ్ చేయించాం. ఎల్ఈడీ లైట్లు చేయించాం. ఉపాధ్యాయులకు సిబ్బందికి కుర్చీలు అందించాం. నిరంతరంగా అశోక్ కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ప్రసాద్ దారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహకాలు స్కూల్ ప్యాడ్స్ బిస్కెట్లు పళ్ళు లాంటివి అందిస్తున్నాం. నాణ్యతమైన విద్యను భవిష్యత్తులో నాణ్యతమైన క్రమశిక్షణతో కూడిన జీవితాలు ఏర్పరచుకునేలా సలహాలను అందిస్తున్నాం. ఇక ముందు అందిస్తాం గురూ గ్రామంలో 70 ఎద్దడి లైట్లు, ఎన్ని గ్రాములు 30 ఎల్లుండి లైట్లు వేయించడం జరిగింది. గురు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు 8 లక్షల రూపాయలను లోన్ కింద డ్రైనేజ్ పైపులు వేయడానికి ఆర్థిక సహాయం అందించడం జరిగినది. గూడూరు గ్రామంలో జోర్వెల్స్ ఏసి ప్రజల దహోర్తీ కి శు ప్రై నీరు అందించడం జరుగుతుంది. అదేవిధంగా కస్తూర్బా స్కూల్ విద్యార్థులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అదే బోర్వెల్ ద్వారా నీళ్లు అందించడం జరిగింది. గూడు గ్రామంలో శివంపేట పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు బిగించిన విషయం మీకు. అందరికీ తెలుసు, నిరుపేదైన మహిళలు విద్యార్థులకు ఇల్లు నిర్మాణంతోపాటు కుట్టు మిషన్లు అందించడం జరిగినది. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఇక్కడ వివరించలేము మీకందరికీ తెలుసు మేము ప్రసాద్ ట్రస్ట్ 2004లో స్థాపించినప్పుడు తయారుచేసిన లోగోలో సర్వ మతాలను దృష్టిలో ఉంచుకొని చేసిన లోగో అందులో వైద్యాలయాలకు విద్యాలయాలకు దేవాలయాలు మసీదులు చర్చిలు తోబాటు తాగునీటి వ్యవసాయం ప్రకృతిని కాపాడే వృక్షాలు వృద్ధుల సంక్షేమం దృష్టిలో ఉ ంచుకొని చేసిన లోగో, మీరు ఇక్కడ ఉన్న వ్యానర్ పైన కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. అప్పటి జిల్లా కలెక్టర్ దినకరన్ ద్వారా వెబ్సైట్, ప్రారంభించుకోవడం ఎప్పుడు అవకాశం ఉన్న ప్రజా సేవలో ముందుండి మా సొంత అవసరాలు వ్యవహారాలను పక్కకు పెట్టి మా కుటుంబాల సంక్షేమం పక్కకు పెట్టి ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నాము. ఈ మధ్యనే వయసు వల్ల ఆరోగ్య కారణాలవల్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ధర్మ సంబంధమైన సేవా కార్యక్రమం పై మాత్రమే దృష్టిని సారిస్తున్నాం ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులు అందించే సేవల్లాగా మేము సేవలు చేయలేం, మాకు సముచితం అనిపించిన సహాయాన్ని మాత్రమే మే అందించగలం అన్ని సందర్భాల్లో ప్రతి ఒక్కరికి సహాయం అందకపోవచ్చు ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకొని ముఖ్యంగా మరియు వ్యక్తిగతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం ఎంతో శ్లాఘనీయం ఆశించదగిన విషయం అని తెలిపారు. 20వ వర్ధంతి సందర్భంగా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని జిన్నారం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రసాద్ విగ్రహానికి సమాధికి ఘనంగా నివాళులు అర్పించారు. శివంపేట మండలంలోని పలు ప్రాథమిక పాఠశాల గూడూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాంబండ, లలో విద్యార్థులకు బిస్కెట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాంబండ పాఠశాల ఉపాధ్యాయులు, తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్, వామన్ శర్మ, గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ రెడ్డి (చిన్న ) గూడూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు



**(సాక్ష్యం న్యూస్) మార్చి10 దంతాలపల్లి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభు త్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు నేడు జీహోనంబర్ 56 ద్వారా 11వేల కోట్లు.డోర్నకల్ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ దంతాలపల్లి మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు 200 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రాంచంద్రు నాయక్ ల చిత్రపటానికీ కృతజ్ఞతతో మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పాలాభిషేకం చేయడం జరుగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసి వైస్ చైర్మన్&మండల అధ్యక్షులు భట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్, డైరెక్ట్ కొమ్ము వాసు, జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి,లింగారెడ్డి,రాంరెడ్డి, కొమ్మినేని సతీష్,కొమ్మినేని రవీందర్, కొత్త కొమురెల్లి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేష్,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, మండల నాయకులు మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,తండ రాములు,నవీన్ రెడ్డి,మధుకర్ రెడ్డి, దుండి వెంకటేశ్వర్లు,వెలిశాల శంకర్,పీసీ మోహన్,వెంకట్ రాములు,వెంకట్ నారాయణ గౌడ్,మహిళా నాయకురాలు గీర్వాణీ గ్రామ పార్టీల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గుండాల అయిలయ్య,ఏరుకొండ యాకన్న,పడిదాంలింగమూర్తి,మహేందర్ రెడ్డి,గుండగానిసైదులు,కోడి స్వామి,ఎర్రం శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు రవి,పొన్నాల వెంకన్న,నవీన్,సురేందర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు...



**సాక్ష్యం (పాపన్నపేట మార్చి 10)** పాపన్నపేట మండల పరిధిలో దౌలపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. మండల కేంద్రమైన పాపన్నపేట లో ఒక పెట్రోల్ పంప్ నిర్మాణం కోసం రెండు జెసిబి లతో తవ్వకాలు జరుపుతున్నారు. సుమారు నాలుగు నుండి ఆరు టిప్పర్ల వరకు రాత్రింబవల్లు నడుస్తున్న కనీసం అటువైపు పోలీస్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అదే గరీబ్ గాడు ఒక ట్రాక్టర్ మట్టి తీస్తే ట్రాక్టర్ సీజ్ చేసే రెవెన్యూ, పోలీస్ అధికారులు ఏమి చేస్తున్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడైనా మట్టి తవ్వకాలు జరపాలంటే కచ్చితంగా మైనింగ్ శాఖ తోపాటు రెవెన్యూ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. ఇలాంటివి ఏవి లేకుండా పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమిని బడ వ్యాపారులు గుల్ల చేస్తున్న సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై పాపన్నపేట తహసిల్దారును వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని వెల్లడించారు.



## ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

* ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీతో గడువు
* వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాదా, పి. ప్రావీణ్య



**వరంగల్ ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ )** ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ ప్లాట్ల యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య లు అన్నారు. సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించు కొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిలరు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం,అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు.అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగంచేసుకు నేవిధంగా చూడాలని కోరారు.జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాత ప్లాట్ల కు సంబంధించి ఎల్ ఆర్ ఎస్ కట్టాలనుకుంటే రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రక్రియ పూర్తయిన తర్వాత సంబంధిత సమాచారం కార్పొరేషన్ కు చేరుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే బల్దియా అధికారుల దృష్టికి తీసుకువస్తే సహకరిస్తారని అన్నారు.ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి 10 మార్చ్ సాక్ష్యం:** ప్రతి దరఖాస్తు దారుకు కాల్ చేసి ఎల్.ఆర్.ఎస్. గురించి వివరంగా చెప్పాలి.మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ కు దరఖాస్తు కు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియపరచాలన్నారు. మండల కార్యాలయ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని సిబ్బందికి అవగాహన కలిపించాలి .జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం జిల్లా కేంద్రంలో గల మెదక్ సబ్ రిజిస్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఎల్.ఆర్.ఎస్. పై , ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల అమలు ను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, , మున్సిపల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీ లు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరిం చారు. మున్సిపల్ వార్డులలో గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్. ఆర్. ఎస్ పై ప్రజలకు అవగాహన పరచాలని తెలిపారు. గతంలో లే అవుట్ చేసి 10 శాతం ప్లాట్లు విక్రయించుకొగా మిగతా 90 శాతం ప్లాట్లకు మార్చి 31 లోగా ఎల్ ఆర్. ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వర్తిస్తుందని తెలియజేయాలని చెప్పారు. మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని,ప్రతి ఒక్క అధికారి భాద్యత తీసుకోవాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బంది ని నియమించుకొవాలన్నారు. రుసుము చెల్లించిన దరఖాస్తును మున్సిప ల్ వార్డ్ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ లు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు.కలెక్టరేట్ లో మండల కార్యాలయాల్లో, మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీ ల్లో ఎల్.ఆర్.ఎస్. సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామపంచాయతీ లలో ఫ్లెక్సీ లు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ లో బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని, ఫ్లెక్సీ పెట్టాలని, ఎల్. ఆర్. ఎస్ పై సభలు సమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో జీతాలు అందక అవస్థపడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

*ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం



**(సాక్ష్యం న్యూస్) మార్చి10 దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక మండలంలోని 17 గ్రామ పంచాయతీ లకు గాను పదిమంది ఫీల్డ్ అసిస్టెంట్లకు జనవరి,ఫిబ్రవరి రెండు నెలల జీతాలు సమయానికి ఇవ్వకపోవడితో కుటుంబపోషణ చాలా ఇబ్బంది కారణంగా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. అంతేకాకుండా మండల అధ్యక్షులు రంజిత్ మాట్లాడుతూ..చాలీచాలని జీతాలతో స్కూల్ ఫీజులు,ఇంటికిరాయిలు, కుటుంబపోషణ ఇంకా అనేక కర్చులతో ఇబ్బందికరంగా ఉంటున్న ఇలాంటి తరుణంలో జీతాలు రెండు నెలలకు మూడు నెలలకు ఇవ్వడం చాలా ఇబ్బందికరంగా ఉన్నదని అన్నారు. మా పైఅధికారుల ఆదేశాల అనుసారం ప్రతి పనీని సమర్థవంతంగా చేయించడం జరుగుతుందని మాకు ప్రభుత్వం ఏటార్గెట్లు ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్నమేము మాకు ఎన్ని ఇబ్బందులుఉన్నా సమర్థవంతంగా పనిచేపించడం జరుగుతుందని తెలపడం జరిగింది. కావున మాబాధలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోవాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క వెంకన్న ,బండారి విజయ, సత్తయ్య, మల్లయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి

* హాజరైన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. మేడిపల్లి సత్యం. శ్రీహరి. నరేందర్ రెడ్డి
* శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే "డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి"
* ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ

**నారాయణఖేడ్ మార్చ్ 10(సాక్ష్యం న్యూస్ )** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ నేడు పూర్తి కానుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం నామినేషన్లు దాఖలు చేయగా.. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఇందులో మెదక్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ నుండీ విజయశాంతి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసారు.ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మేడిపల్లి సత్యం శ్రీహరి. నరేందర్ రెడ్డి అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది.



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లు మంజూరి



**నర్సంపేట మార్చి10 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లను రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి లకు నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృతజ్ఞతలు తెలిపాడు.ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదల విద్య పై చిత్తశుద్ధితో ముందుకు పోతుందని భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించి తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈక్రమంలో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయడానికి 200 కోట్ల చొప్పున,55 నియోజకవర్గాల్లో 1100 కోట్లతో నిధులు విడుదల చేస్తూ జీవో విడుదల చేశారని తెలిపారు. ఈ యొక్క నిధుల మంజూరు మొదటి విడత లోనే నర్సంపేట నియోజకవర్గానికి మంజూరు కావడానికి కృషి చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి పూల బొకే అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గంలో గతంలో ఏనాడు నర్సంపేట నియోజకవర్గం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఏ శాసనసభ్యులు తేలేదని అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గతంలో నర్సంపేట జనియోజకవర్గంలో మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి కృషి చేసి నర్సంపేట నియోజకవర్గం లో పేద బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి పాడుపడ్డారని అన్నారు.

## ఉత్సవాలలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే



**సాక్ష్యం (పాపన్నపేట, 10 మార్చి)** పాపన్నపేట మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామస్థుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను స్వాగతించి, సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సీతానగరం లో జరుగుతున్న బీరప్ప జాతర ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దాపూర్, సీతానగరం భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి...



**సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 10)** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ సమీపంలో అటవీ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు... సంగారెడ్డి జిల్లా తొగర్ పల్లికి చెందిన గొరెల్లి వినోద్ రెడ్డి (33) వంట మనిషి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఈనెల 7న ఇంట్లో నుండి బయటకు వెళ్లారు.తిరిగి ఇంటికి రాలేదు. ఈ క్రమంలో సోమవారం ఏడుపాయల రెండో వంతెన సమీపంలోని అటవీ ప్రాంతంలో బండపై తలకు బలమైన రక్త గాయంతో ఉన్న మృతదేహం ఉందని పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా మృతి చెందింది వినోద్ రెడ్డిగా గుర్తించారు. మృతదేహం తలకు బలమైన గాయం ఉండడంతో అనుమానాస్పద మృతిగా మృతుడి అన్న విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సమాజములో ఆడపిల్లలు అదిశక్తి కావాలంటే కరాటే అవసరం

* ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య



**(సాక్ష్యం న్యూస్) మార్చి10 దంతాలపల్లి** ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ఝాన్సీ లక్ష్మి భాయి సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం కరాటే శిక్షకురాలు రమ్య కరాటేలోప్రతిభ కనపర్చిన విద్యార్థులకు గ్రీన్ బెల్ట్ ,ఆరెంజ్ బెల్ట్ ఇవ్వడం జరిగింది. గ్రీన్ బెల్ట్ విద్యార్థులు నిఖిత, సింధు, మనస్విని మరియు ఆరెంజ్ బెల్ట్ విద్యార్థులు సువార్త, కీర్తన, అయోషా బేగం, నంధిత, రేవతి తదితరులకు సంబంధిత సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న సమాజంలో అడపిల్లలు తమకు తాము రక్షించుకోవలసిన అవసరం ఉందని, అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందు ఉండి ఎదుగుతున్న క్రమంలో వచ్చే ప్రమాదాలనుండి రక్షణ పొందాలంటే,ఆడపిల్లలు అదిశక్తి కావాలంటే కరాటే ఒక్కటే మార్గమని వివరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వి 5 రిపోర్టర్ శంకర్ మృతి

శ్రద్ధాంజలి ఘటించిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



**ములుగు ప్రతినిధి మార్చి 10 సాక్ష్యం న్యూస్** ములుగు జిల్లాలో వి 5 రిపోర్టర్ గా పనిచేస్తున్న,తొగరి శంకర్ గుండెపోటుతో మృతి చెందడంతో సోమవారం భూపాలపల్లి జిల్లా బుద్ధారంలో శంకర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోములుగు జిల్లా టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు సాక్షి టీవీ సీనియర్ జర్నలిస్ట్ షఫీఅహ్మద్, ఉపాధ్యక్షుడు బేతి సతీష్ .టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ ఈటీవీ సీనియర్ రిపోర్టర్ గుడ్ల రాజు .ఐ న్యూస్ రిపోర్టర్ బానోతు వెంకన్న. బిగ్ టివి రిపోర్టర్ సంజీవ్ సీనియర్ కళాకారుడు రహీం మహమ్మద్ సీనియర్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి

* నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
* సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి:
*వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**మెదక్ జిల్లా ప్రతినిధి 10 మార్చ్ సాక్ష్యం:** సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం, హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ. గోపి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ నగేష్ , ఏఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య,మున్సిపల్ కమిషనర్లు, లతో కలిసి జిల్లా కలెక్టర్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయ, విద్యుత్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్ లు పెడుతున్నారని, చివరి ఆయకట్టు వరకు కూడా సాగు నీరు అందించాలని, సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ వ్యవసాయ అధికారులతో సమావేశమై తగు సూచనలు సలహాలు అందిస్తూ ఇరిగేషన్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు కచ్చితంగా క్షేత్రస్థాయిలో ఉండాలని, వరి పంట సాగునీరు అందించేందుకు వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు.రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఏఓ ) వినయ్, నీటిపారుదల శాఖ ఈఈ, శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18న కెయులో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యాయులు నరసింహారావు




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులుబి.నరసింహారావు తెలిపారు. సోమవారం పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో యు.జీ.సి. నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన గుప్పెట్లోకి తీసుకొని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని, వైస్ ఛాన్సలర్ ల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాసే యూజీసీ నూతన ముసాయిదాను రద్దు చేస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గత 13 సంవత్సరాలుగా యూనివర్సిటీలో శాశ్వత ప్రతిపాదికన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విశ్వవిద్యాలయాల విద్య వ్యవస్థ నిర్వహణ అగమ్య గోచరంగా తయారైందన్నారు.నాణ్యమైన బోధన, పరిశోధనల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో విశ్వవిద్యాలయాలు తీవ్ర సంక్షోభంలో కోరుకుపోయి మూసివేత దిశగా పయనిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మార్చి18న కేయూ లో నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, దేశంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి. కావ్య, రాష్ట్ర నాయకురాలు పి.అనూష, నాయకులు గణేష్, యాదగిరి, పెరియార్, సౌమ్య,సాధన, శ్రీజ, చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24 X 7 ప్రజలకు అందుబాటు లో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు, అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికా రు. అనంతరం సాయుధ పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కొసం పనిచేస్తామని, ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మారుతి ప్రతిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రతి విద్యార్థిని సొంత పిల్లల చూసుకుంటున్న ఆకాష్ విద్యా సంస్థ




**నల్గొండ మార్చి 10(సాక్ష్యం న్యూస్):** నల్గొండ జిల్లా ఆకాష్ విద్యాలయంలో చదువుతున్న సీనియర్ జర్నలిస్ట్, ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక సీఈవో మారుతి బిక్షం రెడ్డి కుమారుడు మారుతి ప్రతిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆకాష్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బాలాజీ నాయక్, ప్రిన్సిపల్ ఆంటోనీ లోపేజ్, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి, విద్యార్థిని తన సొంత పిల్లల చూసుకుంటూ విద్యార్థులను అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ మంచి విద్యని అందిస్తున్న ఆకాష్ విద్య సంస్థ యజమాన్యం, అనంతరం జన్మదిన వేడుకల్లో భాగంగా మారుతి ప్రతిక్ రెడ్డి తో కేక్ కట్ చేయించి పలువురు విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతీక్ రెడ్డి విద్యార్థులందరికీ స్వీట్ పంపిణీ చేశారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు దోమల వాగుకు విడుదల చేసిన పాయం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్ ),** సీతారామ ప్రాజెక్టు నీళ్లు దోమల వాగుకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విడుదల చేశారు. సోమవారం ఆయన సుమారు 1000 ఎకరాల మేర బూర్గంపహాడ్ మండలం దోమల వాగు చెరువు ప్రాంతంలో పండిస్తున్న రైతులకు సాగునీటి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు కాలువ నుండి టేకుల చెరువు వాగు దోమలచెరువు ప్రాంతాలకు 75 హెచ్పి కెపాసిటీ గల మోటార్ల సహాయంతో నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయన ఆధ్వర్యంలో చేయటం చాలా సంతోషంగా ఉందని, మార్చి10తేదీ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రైతులకు ఈ నియోజకవర్గంలో ఏఏ ప్రాంతాల్లో అవసరం ఉందో ఆయా ప్రాంతాల్లో సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందజేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ ప్రాంతంలోని ముగ్గురు మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

## పురుషోత్తం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

* కాలిపోయిన మిర్చీ పంటను పరిశీలించిన రవి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్),** పురుషోత్తం కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. సోమవారం పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామంలో పోనగంటి పురుషోత్తం పొలంలో కాలిపోయిన మిర్చి పంటను ఆయన పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ పొలంలో ఆరబోసి ఉన్నటువంటి 70 క్వింటల మిర్చి కి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.పంట పూర్తిగా కాలిపోవడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల పంట నష్టం వాటిల్లడంతో దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. పొన్నగంటి పురుషోత్తం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రూ .15 లక్షల ఆస్తి నష్టం కలిగి ఉండొచ్చని భావిస్తున్నారు. వారిని అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతును ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలి

* అధికారులతో సమీక్ష సమావేశంలో పాయం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్ ),** పెరుగుతున్న ఎండల దృశ్య నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ )లో నియోజకవర్గస్థాయి ఏడు మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు ,ఏపీఓలు మిషన్ భగీరథ , ఇంట్రా మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని నీటి ఎద్దడి నివారణలో ఎంపీడీవోలు, ఎంపీలు ,సెక్రెటరీ కలిసి పని చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు , పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం: పాయం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10,(సాక్ష్యం న్యూస్ ),** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పినపాక నియోజకవర్గం సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్లో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం సాధనకు కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సౌజన్య , మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , మణుగూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొన్నారు.

# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి.

## రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు.

### ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి.

### చుక్కనీరు వృధా కాకుండా సమర్థవంతంగా నీటి నిర్వహణ జరగాలి.


### రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్.

ములుగు ప్రతినిధి మార్చి 10 సాక్ష్యం న్యూస్

రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు.

సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో కలిసి ఐటి డి ఏ ఏటూరు నాగారం కార్యాలయం నుండి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో కొంత నీటి



కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్ధవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు.

భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలు ఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాం

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
-ఖమ్మంలో సభ్యత్వ నమోదు
-వివిధ సంఘాల నుంచి భారీగా చేరికలు

హైదరాబాద్,మార్చి10సాక్ష్యం న్యూస్ :

రాష్ట్రంలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఒకే ఒక్క జర్నలిస్టు యూనియన్ లో కొనసాగిన నియంత పోకడలను వ్యతిరేకిస్తూ 2006లో ఫెడరేషన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటాలకు జర్నలిస్టులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో నిర్వహించిన ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..జర్నలిస్టుల ప్రతి సమస్యపై నికరంగా పోరాడేది ఒక్క టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బలమైన జర్నలిస్టు సంఘంగా టీడబ్ల్యూజేఎఫ్ బలపడిందని, రాబోయే రోజుల్లో వివిధ యూనియన్ల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరుతారని అన్నారు. ఖమ్మంలో ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరటం హర్షనీయమని మామిడి సోమయ్య పేర్కొన్నారు.



టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య మాట్లాడుతూ..ఓ రెండు జర్నలిస్ట్ యూనియన్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు కొడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఆరోపించారు. నాయకులుగా లబ్ధి పొందుతూ.. జర్నలిస్టుల సమస్యలపై స్పందించకుండా... నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే టీడబ్ల్యూజేఎఫ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కొందరు నాటి, నేటి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలి ప్రభుత్వాల వద్ద సైంధవుల పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. యూనియన్ నిర్మాణపరమైన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇంత భారీగా తరలివచ్చి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

### ఖమ్మంలో కదం తొక్కిన జర్నలిస్టులు

దాదాపు 300 మందికి పైగా జర్నలిస్టులు తరలివచ్చి సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. వివిధ జర్నలిస్టు యూనియన్ ల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ లో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు చేరారు. దీనికి ముందు ఖమ్మంలోని కాల్వొడ్డు జూబ్లీ క్లబ్ నుంచి రోటరీ నగర్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి పాత బస్టాండ్



సెంటర్ మీదుగా జడ్పీ సెంటర్ కు ర్యాలీ చేరుకుంది. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు నివాళి అర్పించారు. తిరిగి ప్రారంభమైన మోటార్ బైక్ ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రోటరీ నగర్ లోని సభాస్థలికి చేరుకుంది. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జాతీయ నాయకులు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ లో నూతనంగా చేరిన సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కూరాకుల గోపీ, జానీపాష, తాళ్ళూరి రమేష్, పెండ్ర అంజయ్య, రాంపుడి నాగేశ్వరరావు, కొమెర వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, సుభానీ, మాధవరావు, అయ్యప్ప తదితరులు ప్రసంగించారు

### పునర్ ప్రతిష్ట ప్రధమ వార్షికోత్సవం

కోదాడ మార్చి 10 (సాక్ష్యం)

కోదాడ పట్టణంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయంలో పునర్ ప్రతిష్ట ప్రధమ వార్షికోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్ష కంకణ ధారణ పూజలు, అభిషేకాలు హెూమాలు తీర్థ ప్రసాదాలు,అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి దేవాలయంలో భక్తులు కిటకిటలాడారు. ఆర్యవైశ్య జిల్లా మహాసభ మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటకాలు, ఇబ్బందులు కలుగకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో... యాద సుధాకర్ కళ్యాణి, వెంపటి ప్రసాద్, వెంపటి మధు, కందిబండ ఉపేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులతో కాంగ్రెస్ లీడర్ రివ్యూ?

### మరిపెడ అతిథిగృహంలో ఇందిరమ్మఇళ్లపై సమీక్ష?

### అధికారుల నిర్లక్ష్యమా?

### సంబంధిత అధికారులపై దృష్టి సాగించాలని మరిపెడ మండల ప్రజల విన్నపం?

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 సాక్ష్యం న్యూస్

మహబూబాబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్



అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఇందిరమ్మ గృహ నిర్మాణ కేటాయింపులపై ఎంపీడీవో సహా అధికారులు,కార్యదర్శులతో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ రివ్యూ మీటింగ్ ఉంటుందన్న సమాచారంతో స్థానిక ఎంపీడీవో తో పాటుగా,ఎంపీఓ,ఏపీవో,గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. కానీ కొంత సమయం అనంతరం అనివర్య కారణాలతో ఎమ్మెల్యే కార్యక్రమం రద్దయింది.. అయితే డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రాకపోవడంతో అధికార కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి సదరు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం వివాదాస్పదంగా మారింది.

సుమారు రెండు గంటల సమయం పాటు అధికారులతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇందిరమ్మ ఇళ్లపై రివ్యూ చేయడం విశేషం...ఇప్పటికే డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి కాకుండా,కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల నాయకులదే అంటూ బాహటంగానే చర్చించుకుంటుండంగా ఇలాంటి కార్యక్రమాలు ఆ మాటలని నిజం చేస్తున్నాయి.అధికార పార్టీ మండల నాయకుడైన వ్యక్తి అధికారులతో సమీక్ష చేయడంతో అధికారులు కార్యదర్శులు కక్కలేక మింగలేనటువంటి పరిస్థితిలో వారికి ఎదురు చెప్పలేక రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నామని కొందరు అధికారులు చెప్తున్నారు. జిల్లా కలెక్టర్ , డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్. ఇప్పటికైనా సంబంధిత అధికారులపై దృష్టి సాగించాలని మరిపెడ మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# అధ్వాన స్థితిలో డ్రైనేజీ వ్యవస్థ

డ్రైనేజీ మంచినీటి సమస్యఐ తో రాజీవ్ నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు సోమవారం స్థానిక కోదాడ పట్టణంలోని రాజీవ్ నగర్ లో సిపిఎం పోరుబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు



సమస్యల సాధన కోసం సిపిఎం పోరుబాటలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు .ఈ యొక్క సర్వేలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు. సిపిఎం పట్టణ నాయకులు వి. నారాయణ దాసరి శ్రీను. నక్క గోపి. నరదాస్ శ్రీనివాస్ నన్నూరి లక్ష్మీనరసిమ్మ. కోటమ్మ జయమ్మ బాబ్జి కుమారి పాల్గొన్నారు

### ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

కోదాడ మార్చి 10 (సాక్ష్యం)

ప్రభుత్వం రైతాంగ సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం



నందు రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఆర్డీవో సూర్యనారాయణకి వినతి పత్రం అందించి మాట్లాడారు. రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, నాయకులు బత్తినేని హనుమంతరావు, పాపిరెడ్డి, మాతంగి ప్రసాద్, కమతం పుల్లయ్య, మాతంగి గాంధీ, కొండ కోటేశ్వరరావు, లతీఫ్ రెహమాన్ జానీ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 సాక్ష్యం న్యూస్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి లతొ కలసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు,సోమవారం డోర్నకల్ మండలం, బూర్గపహాడ్ గ్రామానికీ చెందిన అప్పారావు గ్రామంలో ఉన్న రావి చెట్టు వ్రేళ్ళ వలన తమ ఇల్లు పగుళ్లు వస్తున్నాయని వెంటనే పరిష్కరించాలని దరఖాస్తు చేశారు, మహబూబాబాద్ మండలం బేతోలు కూ చెందిన భూక్యా బుజ్జి, భూమి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు, కురవి మండలం కందికొండ గ్రామానికి చెందిన చిలుకపెల్లి ముత్తిలింగం, స్వాతంత్ర సమరయోధులకు ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూమి ఇవ్వాలని దరఖాస్తు చేశారు, వ్యవసాయ శాఖ 3, డిపిఓ 3, డి ఆర్ డి ఓ 4, ఎస్టీ వెల్ఫేర్ 3, ఎంపీడీవో బయ్యారం 5, డోర్నకల్ 3, మహబూబాబాద్ 3, తహసిల్దార్ కేసముద్రం 4, మహబూబాబాద్ 3, తదితర విభాగాలకు చెందిన (84) మొత్తం



దరఖాస్తులు వచ్చాయని తెలిపారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఈఓ ఏ. రవిందర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, డి పి ఓ హరి ప్రసాద్, డి ఎం కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు సీఐ సతీష్ కుమార్

భద్రాద్రి భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10,( సాక్ష్యం న్యూస్ )

, అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మణుగూరు సిఐ సతీష్ కుమార్ అన్నారు. సోమవారం విశ్వసనీయ సమాచారంతో సాంబాయిగూడెం లో గోదావరి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నేపథ్యంలో ఆయన ఆధ్వర్యంలో సిబ్బంది రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాదినపరుచుకొని స్టేషన్ కు తరలించి వాటిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణుగూరులో మండలంలో ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లకు



, ఓనర్లు ఎవరైనా అనుమతులు లేకుండా గోదావరి పరివాహక ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలించడం చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలుతీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## చట్టాలను ఉల్లంఘించే అధికారులను సస్పెండ్ చేయాలి..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్ )

ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ అలవెన్స్ తీసుకుంటూ ఏజెన్సీ చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని ఆదివాసి సంఘాల జేఏసీ అన్నారు. సోమవారం ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులకు నాలా కన్వర్షన్ ఇస్తున్న తహశీల్దార్ కలెక్టర్ కు చెప్పుకున్న నాకేం భయం లేదు అంటున్నారని అన్నారుఅనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేని కరకగూడెం మండల పంచాయతీ అధికారి అని తెలిపారు.ఏజెన్సీ చట్టాలైన భూబదలాయింపు నిషేధ చట్టం 1/70, పెసా చట్టాలను ఉల్లంఘించి కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్, కమర్షియల్ కాంప్లెక్స్, బహుళ అంతస్తులు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు.ఇట్టి అక్రమ నిర్మాణాలపై కరకగూడెం తహశీల్దార్ కి, మండల పంచాయతీ అధికారి కి, పంచాయతీ సెక్రెటరీకి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సుమారుగా సంవత్సరకాలం నుండి కాలయాపన చేశారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకొనలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చర్యలు తీసుకోని పైన తెలుపబడిన అధికారులు లంచాలు తీసుకున్నట్టు అనుకోవాలా ఏజెన్సీలోని ఆదివాసి ప్రజలు, ఆదివాసి సంఘాలు ఎవరేం చేస్తారులే అనే ధీమ అనుకోవాలా అని ప్రశ్నించారు.ఏజెన్సీ చట్టాలు కాపాడవలసిన ఇట్టి అధికారులు చట్టాలు ఉల్లంఘించబడుతుంటే చోద్యం చూస్తున్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## అసత్య ప్రచారాలు నమ్మవద్దు

### నేరుగా తనను సంప్రదించండి
### అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి సంపత్

ములుగు ప్రతినిధి మార్చి 10 సాక్ష్యం న్యూస్

సాధారణ ఉద్యోగులైన నాకు రాజకీయ రంగు పులిమి నాపై అసత్యపు ఆరోపణలు చేస్తూ రాజకీయ ముసుగులో నన్ను అడ్డం పెట్టుకొని స్వార్థపూరిత పనులు చేసుకోవాలని జరుగుతున్న కుట్రలో తనను బలిపశువును చేయడం కోసం



కొందరు స్వార్థపరులైన వ్యక్తులు ఇచ్చే తప్పుడు సమాచారంతో తనపై సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారణమైనవి అలాంటి అసత్యపు ప్రచారాలు ఎవరు నమ్మవద్దని. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అడిషనల్ డివిజనల్ ఇంజనీరింగ్ టీజీఎన్పీడీసీఎల్ ఏటూరు నాగారం అధికారి సుధాకర్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.

ములుగు జిల్లా ఏటూరు నాగారం కార్యాలయం సోమవారం పత్రికల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ నా ఉద్యోగ ధర్మంలో ఎక్కడ తప్పులు చేయకుండా నేను ఎక్కడి నుంచో ఇక్కడ పని చేస్తున్నానని నాకు ఎవరి సహాయ సహకారాలు లేనప్పటికీ నా ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తున్నానని వాపోయారు. ఎవరి దగ్గర డిపార్ట్మెంట్ వరకు సంబంధించి ఎలాంటి డబ్బులు తీసుకోకుండా నిజాయితీగా పనిచేస్తున్నానన్నారు. తనను అబ్బాస్ పాలు చేయడానికి కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని ఎవరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగినచో అటువంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని నేరుగా తనను సంప్రదించాలని ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని తెలిపారు. ఉద్యోగ విధి నిర్వహణలో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర విభజనలో భాగంగా ఇక్కడకు బదిలీపై వచ్చి ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నానని.

నాపై కొంతమంది వ్యక్తులు దుష్ప్రచారం చేస్తూ తెలంగాణలో ఆంధ్ర పాలన అనే తప్పుడు కథనాలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ తనపై అవినీతి ఆరోపణలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగిగా మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తనకు ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేదని. తన కుటుంబ నేపథ్యం రాజకీయ నేపథ్యం కాదని . సాధారణ ఉద్యోగులైన తనపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అన్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ ఆకుల వారి ఘనపురం 12-615/5 నెంబర్లో గల ఇంటిలో నివాసం ఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నానని. అన్నారు. అవినీతి అక్రమాలకు ఎవరు పాల్పడిన సహించేది లేదని తమ కింది స్థాయి ఉద్యోగులు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లయితే తనను నేరుగా సంప్రదించి ఫిర్యాదు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన ఘనత ఆమెదే..

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్ ),

అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన ఘనత సావిత్రిబాయి పూలే కి దక్కుతుందని సింగరేణి ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కళ్యాణి అన్నారు.సోమవారం మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాల పివి కాలనీలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి,కొవ్వొత్తి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు అనగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ,బీసీల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే దానికి మూల కారణం సావిత్రిబాయి పూలే త్యాగాలు అనిగుర్తు చేశారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు సావిత్రిబాయి పూలే త్యాగాలను పాటల రూపంలో ఉపన్యాసాల రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు వేణు ,సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ బాబు , మస్తానయ్య సార్, మహిళ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పంటల పరిరక్షణమే ప్రభుత్వ కర్తవ్యం..

### అధికార యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలి
### వీడియో కాన్ఫరెన్స్ లో ఉత్తమ్,తుమ్మల, శాంతి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్ )

,చేతికొచ్చిన పంటను కాపాడడం



రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని , అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ సి.యం.డి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,వ్యవసాయ శాఖాధికారులు ,విద్యుత్ శాఖాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూసాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువ ఔతున్నాయని ఈ విషయంలో నీటిపారుదల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు సోదాహరణంగా వివరించాలని అధికారులను ఆదేశించారు.రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని సూచించారు.యాసంగి పంటకు సాగు నీరు చివరికంటూ అందించేందుకు నీటిపారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంతారాలు లేవని ఆయన ప్రకటించారు.కాలువల నీటి సరఫరా అంశంలో ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖాధికారుల సహా కారాన్ని తీసుకోవాలన్నారు.అనంతరం వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ బోర్లు ఎండి పోవడమో,మోటార్లు కాలి పోవడం వంటి పరిణామాలతో పంట నష్టం జరుగుతుందంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు రంగంలోకి దిగాయన్నారు.ఇటువంటి విషయంలో అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలన్నారు అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్నిఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామన్నారు.అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయక సాగర్ కు 1.5 టి.యం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్ ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ,కలెక్టర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# ఏఐతో విద్యాబోధన విద్యార్థుల పాలిట వరం ...

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన విద్యార్థుల కు



వరంగా మారనున్నదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం అంజనాపురం ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూఅందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లో కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను జిల్లాలో ప్రారంభించామన్నారు. కనుక పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించాలని అన్నారు. అనంతరం బూర్గంపాడు మండలంలో అంజనాపురం, మొరంపల్లి బంజారా, బూర్గంపాడు 2, నాగినేని ప్రోలు మరియు సారపాక లోని గాంధీనగర్ పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని హైదరాబాదుకు ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్



పాఠశాల ఆవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా తరగతులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల కు పుస్తక పఠనంలో ఉన్న నైపుణ్యాన్ని హిందీ పాఠ్యపుస్తకాన్ని చదివించి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారికి గల ఆసక్తి పాఠ శాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న మెనూపై ఆరా తీశారు. విద్యార్థుల సం ఖ్య, పాఠశాలలో రోజు వారి అమలు చేస్తున్న మె నూ ప్రకారం, లెసన్ ప్రణాళికలు, టాయిలెట్స్ నిర్వహణలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదవటానికి వీలుగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు.మొరంపల్లి బంజర్ లో నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మొరంపల్లి బంజరు లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాపనకు వేపల గడ్డ బస్టాండ్ సమీపంలో సూచించిన నాలుగు ఎకరాల భూమిని పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ డిప్యూటీ తహసిల్దార్ నరేష్, ఎంఈఓ, పాఠశాలల సిబ్బంది ,విద్యార్థులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

### మరిపెడ మండలం అధ్యక్షులు రఘువీరారెడ్డి , యువ నాయకులు అభినవ రెడ్డి ఆధ్వర్యంలో

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 10 సాక్ష్యం న్యూస్



మార్పు కోసం అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదివారం అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూళ్ల నిర్మాణ విద్య కోసం రాష్ట్రంలో 55 రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ.11,600 కోట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయడంతో మరిపెడ మండలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజావుద్దీన్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ..

పేదలు, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. మన డోర్నకల్ నియోజకవర్గంలో ని అయ్యగారి పల్లి గ్రామ పరిధిలో మహబూబాబాద్ - సూర్యాపేట హైవే పక్కనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించుకోవడం సంతోషకరమని ఈ స్కూల్ కి 200 కోట్ల రూపాయలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ పాఠశాలకు 20-25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ పాఠశాలల్లో అద్భుతమైన క్రీడా ప్రాంగణంతో పాటు, ఉపాధ్యాయుల కోసం గృహ సముదాయాన్ని, విద్యార్థులకు అన్ని వసతులలు, సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్య, గ్రంథాలయం, ప్రయోగశాల, మినీయాప్ థియేటర్ కూడా ఉంటాయని. ఇక్కడి విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా సిలబస్ ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఈ పాలాభిషేకంలో మరిపెడ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, అప్సర్ , కుడితి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రవి నాయక్, మాజీ సర్పంచ్ రామ్ లాల్, మెంచ్ అశోక్ , గండి వీరభద్రం,అఫ్జల్ , మండల యూత్ నాయకులు బానోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు ప్రతినిధి మార్చి 10సాక్ష్యం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లా లో ఉన్న సందర్భంగా ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పరిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలంలఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎం పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డి ఎల్ ఏస్ సి నిర్వహించాలి

**డి ఎల్ ఏస్ సి నిర్వహణ చేయకపోవటంలో ఆంతర్యం ఏమిటి**

ములుగు ప్రతినిధి మార్చి 10 సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లాలోని వెంకటాపురం,మంగపేట,ఏటూరునాగారం, కన్నాయిగూడెం,వాజేడు మండలంలోని గిరిజన ఇసుక సొసైటీలకు ప్రభుత్వం జాయింట్ సర్వే నిర్వహణ చేసి నేటికి సంవత్సరం గడుస్తున్నా డి ఎల్ ఏస్ సి నిర్వహించక పోవటంతో వివిధ గిరిజన ఇసుక సొసైటీల అధ్యక్షులు నేడు జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి కలెక్టర్ కి త్వరగా డి ఎల్ ఏస్ సి నిర్వహించాలని వినతులు ఇచ్చారుఇసుక సొసైటీల జిల్లా అధికార ప్రతినిధి దబ్బకట్ల.సుమన్ మాట్లాడుతూ



గిరిజనుల ఇసుక సొసైటీలకు డిఎల్ ఏస్ సి నిర్వహించక పోవటంలో జిల్లా కలెక్టర్ ఆంతర్యం ఏమిటని పాలన అధికారి జిల్లా కలెక్టర్ ను ప్రశ్నించారు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క స్థానిక జిల్లాలోనే అధికారులు వారి యొక్క విధులను మరిచి ఉండటం వల్ల ప్రభుత్వనికి స్థానిక మంత్రి సీతక్కకు ప్రజలలో చెడు సంకేతాలకు పునాది వేసినట్టు అవుతుందని సీతక్క వెంటనే స్పందించి ఇసుక డి ఎల్ ఏస్ సి నిర్వహణకు జిల్లా కలెక్టర్ కి ఆదేశాలను జరిచేయలని గిరిజన ప్రజల సంక్షేమానికి పాటుపడని అధికారులను తొలగించాలని అన్నారు ఈకార్యక్రమంలో ఆయన వెంట పర్షిక.సతీష్.నర్సయ్య. సురేష్.నారాయణ.మొదలగువారు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ పైప్ లైన్ మరమత్తులు

ములుగు ప్రతినిధి మార్చి 10సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని అకులవారి ఘనపురం లక్ష్మి దేవర గుడి ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలీ పోయి నీళ్లు వృథాగా పోతున్నాయి నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల దేవేందర్. చిటమట రఘు ల దృష్టికి సమస్య తీసుకొని వెలగా వెంటనే స్పందించిన



నాయకులు స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు తెలుపడం తో గ్రామపంచాయతీ సిబ్బందితో దగ్గరుండి పైపు లైన్ మరమ్మతు పనులు క్లియర్ చేయడం జరిగింది. ప్రజలు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి సిబ్బంది అనిల్. లాల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్

హైదరాబాద్,మార్చి10 : తెలుగు రాష్టాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి:కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10 ,(సాక్ష్యం న్యూస్)

,ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు

.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులను ఆయన తెలిపారు.లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన వనపర్తి వీరభద్రం సన్నాఫ్ గోపయ్య వ్యవసాయం సరిగా కలిసి రావట్లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని నాకు 68 సంవత్సరాలు వచ్చాయని వృద్ధాప్య పెన్షన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు. పాల్వంచ శ్రీనగర్ కాలనీ ఐదో వార్డుకు చెందిన ప్రజలు శ్రీనగర్ కాలనీలో ఇంతకుముందు రెండువైపులా



సిమెంట్ రోడ్డు వేశారని ఈ రోడ్డుల మధ్య కలవర్టర్ నిర్మించలేదని దీనివలన శ్రీనగర్ కాలనీ విద్యార్థులు స్కూలుకు మరియు కొత్తగూడెం వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ఏఈ వచ్చి కొలతలు వేసుకొని వెళ్లినారని ఇంతవరకు పని మొదలు పెట్టలేదని రెండు సిమెంట్ రోడ్ల మధ్య కల్వర్టరు నిర్మించాల్సిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో నివాసము ఉంటున్న రైతులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు పైన తమకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఇచ్చినటువంటి సొమ్మును గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరియు బ్యాంక్ సిబ్బంది కలిసి షరాసులైన తమను మాయమాటలు చెప్పి పోడు భూములకు పట్టాలిపిస్తాం, కోడి భూముల్లో బోరు వేయిస్తాం వాటికోసం మీరు బ్యాంకుల్లో సంతకాలు చేయాలని నమ్మబలికి, బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి, తమకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బును వారి వ్యక్తిగత ఖాతాలకు పదలాయింపు చేసుకున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ సొమ్మును తమకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి ఎండార్స్ చేశారు.బూర్గంపహాడు మహా మండలం దుర్గంపాడులో నివాసం ఉంటున్న తోకల నాగులు సన్నాఫ్ తోకల పిచ్చయ్య (లేటు) బూర్గంపాడు గ్రామంలో సర్వేనెంబర్ 14/1 మూడు ఎకరాల 22 కుంటలు రేగడిగిన ఇనం పట్టా భూమి తన తండ్రి తోకల పిచ్చయ్య వారి పేరు మీద ఉన్నదని, మా తండ్రి చనిపోయారని, కావున భూమికుల పత్రమును తన పేరు మీదకు మార్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు ఈ సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న దేగల తిరుపతి సన్నాఫ్ మల్లయ్య 20 సంవత్సరాల క్రితం మణుగూరు సమితి సింగారం గ్రామంలో మూడు సెంట్ల స్థలంలో రేకుల కప్పు తోటి ఉన్న ఇంటిని కొనుగోలు చేశానని, ఇప్పుడు ఆ ఇంటి పక్కన ఉంటున్న కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు, స్థలంలో ఉన్నటువంటి రేకుల ఇంటిని కూల్చి నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, ఎందుకు అని ప్రశ్నించగా భయభ్రాంతులకు చేస్తున్నారని దయచేసి ఆస్తిని నాకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి, తగు చర్యలు అయితే అధికారికి ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## సాగులో ఉన్న పంటల పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇరిగేషన్, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**వేసవిలో నల్గొండ జిల్లాలో సాగులో ఉన్న పంటలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామం**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ మార్చి 10(సాక్ష్యం న్యూస్):

వేసవిలో నల్గొండ జిల్లాలో సాగులో ఉన్న పంటలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు





తెలిపారు. సోమవారం రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో కలిసి ప్రస్తుతం సాగులో ఉన్న పంటల పై హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇరిగేషన్, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని రబీ పంటల పరిస్థితి ని జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ ఈ సంవత్సరం ప్రాజెక్టుల కింద కాలువల ద్వారా సాగునీరు అందిస్తున్న ప్రాంతంలో పంటలకు ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే ఎలాంటి విద్యుత్తు సమస్య లేదని, హై వోల్టేజ్, విద్యుత్తు అంతరాయం వంటి సమస్యలు లేవని తెలిపారు. అయితే బోర్ల ద్వారా వ్యవసాయం చేస్తున్న ప్రాంతాలలో కొంత ఇబ్బంది ఉందని, ఆ ఇబ్బందిని అధిగమించేందుకు ఎప్పటికప్పుడు నీటిపారుదల, విద్యుత్, వ్యవసాయ అధికారులతో సమీక్షిస్తున్నామని తెలిపారు. సాగునీటి నిర్వహణ, సాగులో ఉన్న పంటలు, విద్యుత్తు అంశాలపై మీడియాలో వచ్చే కథనాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు. రానున్న 5,6 రోజుల్లో నకిరేకల్, మునుగోడు లోని కొంత భాగంలో భూగర్భ జలాల పై ఆధారపడ్డ చోట మాత్రమే సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గత శనివారం జిల్లాలోని నీటిపారుదల పరిస్థితులు, విద్యుత్తు, తాగునీటిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించడం జరిగిందని, దీంతోపాటు, ఎప్పటికప్పుడు ఈ మూడు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పంటలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సాగు నీటితో పాటు, విద్యుత్ వల్ల ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పొట్ట దశలో ఉన్న వరి పొలాలకు క్రమం తప్పకుండా నీరు ఇవ్వాలని చెప్పారు. రానున్న 15 రోజులు చాలా ముఖ్యమని, వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేయాలన్నారు. కాలువల ద్వారా కాకుండా బోర్ల ద్వారా వ్యవసాయం చేసే ప్రాంతాలలో బోర్లు ఎండిపోకుండా చూడాలన్నారు. ఇరిగేటెడ్ ఏరియాలో పైనున్న రైతులు ఎక్కువ నీరు వాడకుండా పోలీసుల సహకారంతో కాలువల కింది అన్ని పొలాలకు సాగుమీద చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని, ముఖ్యంగా ఆయిల్ పామ్ పంటలు వేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని, దీనివల్ల సాగు నీరు, విద్యుత్తు వినియోగాయం తక్కువగా అవసరం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తదితరులు హైదరాబాద్ నుండి హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

### వ్యర్థ పదార్థాలను తొలగించిన నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు,

ములుగు ప్రతినిధి మార్చి 10సాక్ష్యం న్యూస్

మండలంలోనీ ప్రజలు వ్యర్థ పదార్థాలు దుర్వాసన తొ తీవ్ర ఇబ్బంది పడుతు%శీ%డటం ప్రజలు సమస్య ను తెలుసుకొని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు చిటమట రఘు ఆధ్వర్యంలో సోమవారం వ్యర్థ పదార్థాలను తొలగించిన్నారు.




ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని జంపన్న వాగు కు పోయే దారిలో కోళ్ల షాపు వ్యాపారస్తులు చేపల వ్యాపారస్తులు కొంతమంది వ్యాపారులు తమ షాప్ లో ఉన్న వ్యర్థాలను తీసుకొని వచ్చి దూరం పడేయకుండా రామాలయం జంపన్న వాగు కు పోయే దారిలో పోస్తున్నారని, ప్రతి అవసరానికి మంచికి,చెడుకు, గ్రామస్తులు బట్టలు ఉత్తు కోవడానికి, గ్రామస్తులు ఇంటి అవసరాలకు అటునుండే పోతుంట్టారు, అక్కడ వ్యర్థాలను పోయడం వల్ల దుర్వాసన వస్తుండడం తో ఆ దారి నడవకుండా అవుతుందని, చుట్టు పక్కల నివాసం ఉంటున్న ప్రజలు దుర్వాసన వల్ల అనారోగ్యం పాలు అవుతున్నమని, వస్తున్న దుర్వాసనతో ఇక్కడ ఉండలేని పరిస్తితి ఉందని, ఇక్కడ వ్యర్థాలు పోసే వ్యాపరస్తులపై వారిపై గ్రామపంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

అక్కడ నీ నివాసం ఉంటున్న ప్రజలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో అక్కడున్న వ్యర్థాలను తొలగించడం జరిగింది.అక్కడ నివాసం ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 10(సాక్ష్యం న్యూస్): ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా స్థాయితో పాటు, మండల, గ్రామస్థాయి వరకు ఇదే ఒరవడిని పాటించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా





సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం ప్రజలు పెద్ద ఎత్తున ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులను సమర్పించారు. సుమారు 100 ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులు సమర్పించగా, అందులో ఎప్పటిలాగే వ్యక్తిగత విషయాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి, ఆ తర్వాత భూములకు సంబంధించిన ఫిర్యాదులు ,ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులను సరైన విధంగా పరిష్కరించాలని, ఫిర్యాదుదారులకు ఫిర్యాదు పరిష్కారం పై స్పష్టమైన వివరణ ఇవ్వాలని, ఒకవేళ పరిష్కారం కానట్లయితే ఎందుకు కావటం లేదో తెలియజేయాలి అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధామ్య పథకాలను ఆయా శాఖల అధికారులు మీడియా ద్వారా ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. భూములకు సంబంధించిన కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం..

### భూమి పూజ చేసిన పాయం..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 10,( సాక్ష్యం న్యూస్ ),

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం





వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలం రేగళ్ల , మద్దెలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు కొమర వెంకటేశ్వర్లు సనప అశ్విని పిజ్జా నాగేశ్వరరావు సొంత స్థలాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల పాలిట వరంగా మారిందన్నారు.రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచిస్తుందని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు,కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ గారు,కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు నామినేషన్లు

## టిడిపి నుంచి ముగ్గురు నామినేషన్ దాఖలు.. బిజెపి నుంచి సోము వీర్రాజు నామినేషన్

## హాజరైన మంత్రులు లోకేశ్, అచ్చన్నాయుడు

అమరావతి,మార్చి10(సాక్ష్యం): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరపున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. తరవాత బిజెపి నుంచి సోమువీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు ,బీజేపీ కి చెందిన సోమువీర్రాజు నామినేషన్లు దాఖలు చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. తొలుత టీడీపీకి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజెపీ కి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేయడం జరిగింది. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి ,రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.



ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు. కూటమిలోని బీజెపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు,ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.

# గరిమెళ్ల పార్థివదేహానికి పలువురి నివాళి

## నేడు తిరుపతిలో అంత్యక్రియలకు ఏర్పాట్లు

తిరుపతి,మార్చి10(సాక్ష్యం): బాలకృష్ణ ప్రసాద్ పార్థివ దేహానికి మంగళవారం తిరుపతిలో అంత్యక్రియలు జరగనున్నాయి. ఆదివారం గుండెపోటుతో మరణించిన గరిమెళ్లకకు అనేకులు సంతాపం తెలిపారు.

ఆయన భార్య పేరు జి.రాధ. అమెరికాలో ఉన్న ఆయన కుమారులు పవన్‌కుమార్, అనిల్‌కుమార్ మంగళవారం తిరుపతికి చేరుకోనున్నారు. వారు వచ్చాక అంత్యక్రియలు పూర్తి చేస్తారు. చిన్న కుమారుడు అనిల్‌కుమార్‌తో కలిసి బాలకృష్ణ ప్రసాద్ పలు సంగీత కార్యక్రమాల్లో పాటలు పాడారు. తిరుపతి భవానీనగర్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్న బాలకృష్ణ ప్రసాద్ గృహం సంగీత పాఠశాలలా ఉంటుందని ఆయన అభిమానులు, శిష్యులు చెబుతుంటారు. ఆయన ఎందరికో అన్నమాచార్య కీర్తనలు పాడడం నేర్పారు. వేలమంది శిష్యులను అక్కున చేర్చుకొని విద్యను అందరికీ పంచారు. సంప్రదాయ కర్ణాటక సంగీతంతో పాటు లలిత, జానపద సంగీతంలోనూ పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ఆయనకు తంబుర వాయిద్యం అంటే మక్కువ. తితిదే ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన మధుర గాత్రంతో శ్రీవేంకటేశ్వరస్వామి కృపాకటాక్షాలకు



ఆయన పాత్రులయ్యారని, అలాంటి మహనీయుడు మనల్ని వదిలి వెళ్లడం బాధాకరమని పేర్కొన్నారు. ‘1978 నుంచి 2006 వరకు తితిదేలో ఆస్థాన గాయకుడిగా పనిచేసిన గరిమెళ్ల.. 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేశారు. సంప్రదాయ కర్ణాటక, జానపద, లలిత సంగీతంలోనూ ప్రవీణులైన ఆయన శ్రీవారి సేవలో తరించారు‘ అని ఆదివారం 'ఎక్స్'లో చంద్రబాబు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతిపై జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. 'ఈ తరానికి అన్నమాచార్య కీర్తనలను చేర్చేందుకు ఆయన ఎంతో తపించి పలు కార్యక్రమాలు నిర్వహించారు. బాలకృష్ణ ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నా' అని పేర్కొన్నారు. సంప్రదాయ, జానపద, లలిత సంగీతాల్లో తనదైన ముద్ర వేసిన గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటని మంత్రి నారా లోకేశ్ అన్నారు. తితిదే ఆస్థాన సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ మృతిపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అధికారులు, ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆయన పార్థివదేహం వద్ద అనేకులు నివాళి అర్పించారు. అన్నమయ్య పదార్చనకే అంకితమై.. అనుదినం తన స్వరమాధుర్యంతో పండిత పామరులందరినీ భక్తి పారవశ్యంలో ముంచెత్తిన విఖ్యాత సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ (76) స్వరం మూగబోయింది.

తిరుపతి భవానీనగర్‌లో తన స్వగృహానికి సమీపంలో నడకకు వెళ్లిన ఆయన ఆదివారం గుండెపోటుతో కన్నుమూశారు. ప్రతి శుక్రవారం తితిదే ఆలయాల్లో ఆయన ప్రత్యక్షగానం ఇక వినిపించదనే చేదునిజాన్ని ఆయన శిష్యబృందం, అన్నమాచార్యుల అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ 1948 నవంబరు 9న రాజమహేంద్రవరంలో కృష్ణవేణి, నరసింహారావు దంపతులకు జన్మించారు. కర్ణాటక సంగీతంలో డిప్లొమా చేశారు. ఆల్ ఇండియా రేడియోలో ఏ గ్రేడ్ గాయకులుగా రాణించారు. తితిదేకి చెందిన అన్నమాచార్య ప్రాజెక్టులో 1978లో గాత్ర కళాకారుడిగా ప్రవేశించి ఆస్థాన విద్వాంసుని హోదాకు ఎదిగారు. సంగీత కళానిధి నేదునూరి కృష్ణమూర్తి ఆయన గురువు. గరిమెళ్ల వెయ్యికి పైగా అన్నమాచార్య కీర్తనలకు సంగీతాన్ని అందించడమే కాకుండా తితిదే కోరిక మేరకు 800 పాటలను రికార్డింగ్ చేశారు. 50కి పైగా శాస్త్రీయ కృతులను విడుదల చేశారు. 300కు పైగా లలిత సంగీత పాటలకు గాత్రాన్ని అందించారు. అహోబిల మఠం ఆస్థాన గాయకుడిగా వ్యవహరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నుంచి 2023 ఫిబ్రవరి 23న కేంద్ర సంగీత, నాటక అకాడమీ అవార్డును గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ అందుకున్నారు. శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు, కేంద్ర సంగీత, నాటక అకాడమీ అవార్డును గరిమెళ్ల అందుకున్నారు. దేశవిదేశాల్లో 6వేల సంగీత కచేరీలు చేయడం విశేషం. తితిదే ద్వారా అన్నమాచార్యులకు సంబంధించి 12 ప్రచురణలు అందించారు. 25కు పైగా రాగాలను అన్నమయ్య పాటలు, స్వీయకృతులకు సృష్టించారు. ఈ నెల 6న యాదగిరిగుట్టలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో సైతం ఆయన తన గీతాలాపనతో ఆధ్యాత్మికతను పంచారు.

# ఎమ్మెల్సీ స్థానాల్లో పలువురికి నిరాశ

## ఉన్న మూడు సీట్లలో కొందరికే చాన్స్

## పార్టీ నిర్ణయమే శిరోధార్యమన్న బుద్దా, వర్మలు

విజయవాడ,మార్చి10(సాక్ష్యం): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి టిక్కెట్లు ఆశించి భంగపడ్డ టిడిపి నేతలు నిర్వేదం ప్రకటించారు. పొతతులకు తోడు ఉన్న మూడు సీట్లలో సర్దుబాట్ కారణంగా తమకు సీటు దక్కలేదని ప్రకటించారు. బుద్దా వెంకన్న, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎన్‌వఇఎస్ వర్మలు తమకు టిక్కెట్లు దక్కకపోవడంతో ఆవేదన చెందినా, అంతిమ నిర్ణయం పార్టీ అధినేతదేనని అన్నారు. పొత్తులో పోగా మిగిన మూడు ఎమ్మెల్సీలకు అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది..

ఐదు స్థానాలను ఎన్నికలు జరగనుండగా.. జనసేన, బీజేపీకి తలో సీటు కేటాయించి.. మిగతా మూడు స్థానాలకు కావలి గ్రీష్మ.. బీద రవిచంద్ర.. బీటీ నాయుడు పేర్లను ఖరారు చేశారు . ఇప్పటికే జనసేన అభ్యర్థిగా నాగబాబు నామినేషన్ దాఖలు చేయగా.. సోము వీర్రాజు పేరును సోమవారం ఖరారు చేసింది బీజేపీ.. అయితే, గత ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన బుద్దా వెంకన్నకు సర్దుబాట్లలో భాగంగా సీటు దక్కలేదు.. కానీ, ఈ సారి ఎమ్మెల్సీ సీటు వస్తుందనే నమ్మకంతో ఉన్న ఆయనకు అది సాధ్యం కాలేదు.. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ తనకు రాకపోవటంపై మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.చంద్రబాబు నాయుడు నాకు దేవుడు.. నేను ఆయన భక్తుడిని అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బుద్దా వెంకన్న.. దేవుడు కూడా అప్పుడప్పుడు పరీక్ష పెడతాడు.. కానీ, నాకు పదవి వచ్చినా.. రాకపోయినా.. అంకిత భావంతో పనిచేస్తాను అని స్పష్టం చేశారు.. రాజకీయాల్లో పదవి అనేది ఒక క్రీడగా అభివర్ణించిన ఆయన.. ఒక్కోసారి పదవి వస్తుంది.. ఒక్కోసారి రాదు.. ఏ సందర్భంలో నైనా నేను ఒకేలా ఉంటాను అని పేర్కొన్నారు.. నాకు పదవి రాకపోయినా బాధ పడను అని వ్యాఖ్యానించారు.. అనేక ఈక్వేషన్స్ తో ఎమ్మెల్సీల ఎన్నిక జరిగిందన్నారు.. కొత్త ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వటం సరైందే అన్నారు. తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో కార్యకర్తలతో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడంపై ఆయన మాట్లాడారు. 'రాజకీయాల్లో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలోనే పదవులు విభజించాలంటే మదనపడతాం. అలాంటిది రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయి. ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం. తెదేపా అధినేత, సీఎం చంద్రబాబుతో 23 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో సమస్యలపై పనిచేశాం. చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలకు నాతో పాటు నా కుటుంబం, పిఠాపురం నియోజకవర్గ తెదేపా కార్యకర్తలు కట్టుబడి ఉంటారు. పార్టీ కార్యకర్తల కష్టాల్లో తోడుగా ఉంటాం‘ అని వర్మ తెలిపారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా స్వర్ణాంధ్ర

## పి-4కు అనుగుణంగా అభిప్రాయ సేకరణ

విజయవాడ,మార్చి10(సాక్ష్యం):సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర అ 2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు జీరో పావర్టీ-పీ4 విధానం అమలుకు కసరత్తు జరుగుతోందని.. ఈ ప్రయాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రఅ2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన పేదరికం నిర్మూలనం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనుందని.. ప్రభుత్వం, దాతలు, ప్రజాభాగస్వామ్యంతో పేదరికం లేని సమాజం లక్ష్యంగా ఈ పీ4 విధానం అమలుకానుందని వివరించారు. ముఖ్యంగా యువతకు జ్ఞానం, నైపుణ్యాలు అందించడం, ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు, సుస్థిర ఉపాధి అవకాశాల సృష్టి, వృద్ధికి దోహదం చేసే మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు తోడు సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయడం పీ4 విధానమని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంపై ప్రజల నుంచి సూచనలు తీసుకోవడం జరుగు తోందన్నారు. ఈ నెల 25వ తేదీలోగా అభిప్రాయాలు తెలియజేసి.. ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికీ ప్రగతిలో భాగస్వాములు కావాలని, మీ సలహాలను ప్రశంసిస్తూ ఒక ప్రశంసా పత్రం కూడా అందించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులు యధాతథం

## గతంలో ఉన్న విధాన్నే కొనసాగిస్తామన్న నారాయణ

## మంత్రులు కమటి సమావేశంలో పలు అంశాలపై చర్చ

అమరావతి,మార్చి10(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేసే భూకేటాయింపుల విషయంలో గతంలో ఉన్న విధానాన్నే కొనసాగిస్తామని మంత్రుల కమిటీ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో సంస్థలకు భూకేటాయింపులపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రుల కమిటీ సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర,



టీజీ భరత్, కందుల దుర్గేశ్ సమావేశానికి హాజరయ్యారు. భేటీ అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ‘గతంలో 131 మందికి భూములు కేటాయించాం. వాటిలో 31 సంస్థలకు చేసిన కేటాయింపులను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నాం. రెండు సంస్థలకు గతంలో కేటాయించిన విధంగా కాకుండా వేరే చోట కేటాయింపులు చేయాలని నిర్ణయించాం. 16 సంస్థలకు స్థలంతోపాటు పరిధిని మార్చాం‘ అని మంత్రి తెలిపారు.‘201419లో రాజధాని నిర్మాణం కోసం రైతులు దాదాపు 34వేల ఎకరాలు ఇచ్చారు. రూ.43 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచాం. రాజధాని పరిధిలో రహదారుల నిర్మాణాలు కూడా చేపట్టాం. సుమారు రూ.9వేల కోట్లు ఖర్చు చేశాం. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంతా మారిపోయింది. కక్ష సాధింపుతో మూడు ముక్కలాటలాడి రాజధాని నిర్మాణాన్ని పక్కన పడేశారు. ఏపీ రాజధాని అమరావతే అని ఎన్నికలకు ముందు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చెప్పడంతో అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వంలో మేం దీనిపై దృష్టి సారించాం. దాదాపు 8 నెలలు కష్టపడి అనేక న్యాయపరమైన చిక్కులను పరిష్కరించాం. రూ.48 వేల కోట్లకు టెండర్లు పిలిచాం. వాటిని ఓపెన్ చేశాం. రెండు రోజుల్లో అగ్రిమెంట్ పక్రియ కూడా పూర్తవుతుంది. ఆ వెంటనే ఆయా సంస్థలు పనులు ప్రారంభిస్తాయి‘ అని మంత్రి తెలిపారు.

# పార్టీకోసం పనిచేసిన అనుభవం సోముది

## మంత్రి సత్యాకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి,మార్చి10(సాక్ష్యం): ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీల్లో బీజేపీ తరపున సీనియర్ నాయకులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు నామినేషన్ వేశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు సహకారం ఆశీర్వాదం కోరడం జరిగింది.. బీజేపీ సిద్దాంతంతో పార్టీ విస్తరణ కోరకు నిరంతరం సోము వీర్రాజు సేవలు అందిస్తున్నారని అన్నారు.. ఎమ్మెల్సీ స్థానానికి సరైన అభ్యర్థిగా అతడ్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. . గతంలో శాసన మండలి సభ్యుడిగా ప్రజా సమస్యలపై సోము పోరాటం చేశారు.. విశేష అనుభవంతో శాసన మండలిలో బీజేపీ అడుగు పెడుతుంది.. సంఖ్య బలం మండలిలో ఉందని వైసీపీ సభ్యులు వస్తున్నారు.. మండలిలో వారు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మేము ఎండకడుతున్నాం.. అలాగే, సీనియర్ నాయకులు అయిన సోము వీర్రాజు మాతో పాటు గళం విప్పుతారు.. ఇక, స్వర్ణంధ్ర ప్రదేశ్ ని తీర్చిది÷-దదెందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అని మంత్రి సత్య కుమార్ చెప్పుకొచ్చారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు మాట్లాడుతూ.. చంద్రబాబు ఆధ్వర్యంలో మేము కలిసి పని చేస్తామన్నారు. రెండోసారి కౌన్సిల్ సభ్యుడిగా ప్రవేశిస్తున్నాను.. కేంద్ర పార్టీ ప్రతిపాదన మేరకు సీఎం చంద్రబాబు అమోదించారు.. వారికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. ఇక్కడున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రం అడిగిన వెను వెంటనే కేంద్రం సహకారం అందిస్తుంది.. అభివృద్ధికరమైన కార్యక్రమాలకి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని సోము వీర్రాజు పేర్కొన్నారు.

# అమరావతి నిర్మాణానికి పూర్తి సహకారం

## అంతర్జాతీయ రుణాల కోసం చేయూత

## ఇవేవీ అప్పుల పరిమితిలోకి రావు

## ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి10(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. అందుకు అనుగుణంగానే రాజధానికి రుణాలు సమకూర్చే వ్యవహారంలో సహాయ సహకారాలు అందిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)ల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో వైకాపా సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.‘ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని అన్నారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటివరకు ప్రత్యేక సాయం, గ్రాంట్స్ కింద ఏపీకి రూ.2,500 కోట్లు ఇచ్చాం. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశాం. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదు.

ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్ఠంగా రూ.1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా (గ్రాంట్) ఆంధ్రప్రదేశ్‌కు ‘కౌంటర్ పార్ట్ ఫండింగ్‘ సమకూర్చాలని కూడా నిర్ణయించాం. ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని రాష్ట్ర రుణ పరిమితి (ఎఫ్ఆర్‌బీఎం)లో లెక్కించకూడదని నిర్ణయించాం. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉంటుందని కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా వివరించారు.

# శ్రీకాకుళంలో ఫిషింగ్ హార్బర్, రెండు ఫిషింగ్ జెట్టీలు

## నౌకాయాన శాఖ మంత్రి శరబానంద సోనోవాల్‌కు రామ్మోహన్ లేఖ

న్యూఢిల్లీ,మార్చి10(సాక్ష్యం): శ్రీకాకుళం జిల్లాలో ఫిషింగ్ హార్బర్, రెండు ఫిషింగ్ జెట్టీలు ఏర్పాటు చేయాలని కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి శరబానంద సోనోవాల్‌ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు లేఖ రాశారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 197 కి.మీ మేర తీర ప్రాంతం ఉందన్నారు. ఇక్కడి గ్రామాల ప్రజలు మత్స్య సంపద పైనే ఆధారపడి ఉన్నందున ఫిషింగ్ హార్బర్, జెట్టీలు ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామం వద్ద మత్స్య నౌకాశ్రయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.‘వజ్రపుకొత్తూరు మండలంలోని మంచినీళ్లపేట, గార మండలంలోని కళింగపట్నం వద్ద ఫిషింగ్ జెట్టీలు ఏర్పాటు చేయాలి. 230కి పైగా గ్రామాల్లో మత్స్యకారులు నివసిస్తున్నారు. చేపలు పట్టేందుకు సరైన వసతులు లేకపోవడంతో ఉపాధి లేక వేరే రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. స్థానికంగా ఉద్యోగ, ఉపాధి కల్పన జరగాలంటే సరైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఫిషింగ్ హార్బర్, ఫిషింగ్ జెట్టీలు ఏర్పాటు చేయాలి. దీని ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుంది. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు వలసలు తగ్గిపోతాయి‘ అని రామ్మోహన్ నాయుడు లేఖలో పేర్కొన్నారు.

# దాతలసహకారంతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం

## అసెంబ్లీలో మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

అమరావతి,మార్చి10(సాక్ష్యం): కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, అవసరమైన చోట తహసీల్దారు కార్యాలయాలను నిర్మిస్తామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శాసనసభలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ల నిర్మాణంపై



సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చిన ఆయన.. కొత్త జిల్లాల్లో కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్ ఆఫీసులు, అవసరమైన చోట తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని అన్నారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నందున దాతల సహాయంతో నిర్మాణాలు చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నాం అని వెల్లడించారు. దాతల నుండి నిధులు ఎలా సేకరించాలి, ఎలా ఖర్చు పెట్టాలనే అంశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వారి పార్టీ కార్యాలయాలను కట్టకోవాలనే తపన తప్ప కొత్త కలెక్టరేట్లు కట్టాలన్న ఆలోచన చేయలేదు అని మండిపడ్డారు.. ఇక, వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న ఆందోళనల నుండి ప్రజల దృష్టిని మరల్చించేందుకు అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారు. కానీ, జిల్లాల విభజనలో గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న లోపాలను వరుసగా సరిచేస్తున్నామని వెల్లడించారు.



## ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో ఎవరు కీలకం?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 భారత్ కైవసం చేసుకున్న తరువాత దేశమంతా టీమ్ ఇండియా ఆటగాళ్లపై ప్రశంసలు కురిపిస్తోంది. ఒక్క ఓటమి లేకుండా అందర్నీ ఓడిస్తూ ఫైనల్‌కు చేరుకున్న తీరుకు హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు. లీగ్ దశ నుంచి సెమీఫైనల్స్, ఫైనల్స్ అన్నింటా టాస్ ఓడినా విజయం మాత్రం దూరం కాలేదు. రోహిత్ శర్మ నేతృత్వంలో టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకోవడంలో క్రెడిట్ ఎవరికి దక్కుతుందనేది ప్రధానంగా ఇప్పుడు చర్చనీయాంశమైంది. ముఖ్యంగా రోహిత్ శర్మకు పెద్ద పీట వేయాలి. ఎందుకంటే డెడ్లీ పిచ్‌పై నలుగురు స్పిన్నర్లతో రంగంలో దిగి ఎప్పటికప్పుడు బౌలింగ్ మార్చుతూ సమయానుకూలంగా వికెట్లు దక్కించుకుని టీమ్ ఇండియాను విజయం దిశగా నడిపించాడు. అద్భుతమైన ఫామ్‌తో అందరి నోళ్లు మూయించాడు. సీనియర్లు ఇక ఆటకు దూరం కావల్సిందే, రిటైర్‌మెంట్ ప్రకటించాల్సిందే అంటూ వచ్చిన విమర్శలు ఇప్పుడు ఆగిపోయాయి. ఎందుకంటే జట్టు విజయంలో ఆ సీనియర్లే దిక్కయ్యారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లా, కేఎల్ రాహుల్ అవసరానికి తగ్గట్టుగా ఆడి రాణించారు. ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ చెలరేగడం, పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీతో సమాధానం చెప్పడం, సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ నిలబడి గెలిపించడం అందరికీ తెలిసిందే. మొన్నటి వరకు విమర్శలు ఎదుర్కొన్న ఈ ముగ్గురు సీనియర్లు జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఇక టీమ్ ఇండియా విజయంలో బౌలర్లదే పైచేయి అని చెప్పాలి. ఎప్పటికప్పుడు వికెట్లను పడగొడుతూ ప్రత్యర్థి జట్లను ఇరకాటంలో పెట్టగలిగారు. ముఖ్యంగా మొహమ్మద్ షమి, వరుణ్ చక్రవర్తిలు చెరో మ్యాచ్‌లో ఐదు వికెట్ల ఫీట్ సాధించడం విశేషం. ఇక కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ స్పిన్‌తో ప్రత్యర్థుల్ని కట్టడి చేయగలిగారు. మొత్తానికి బౌలర్లు, సీనియర్లు కలిపి ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియాను ఛాంపియన్‌గా నిలిపారు.

# 25 ఏళ్ల కిందట ఓటమికి భారత్ ప్రతీకారం

## 37 ఏళ్ల తర్వాత ఫైనల్ లో న్యూజిలాండ్ పై విజయం

### ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్ పలు రికార్డులు


ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ముఖ్యంగా 25 ఏళ్ల కిందట ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ముఖ్యంగా 37 ఏళ్ల తర్వాత భారత జట్టు ఐసీసీ ఫైనల్ లో న్యూజిలాండ్ పై విజయం సాధించింది. 1988లో రవి శాస్త్రి కెప్టెన్సీలో భారత్ నెగ్గిన తర్వాత మరో ఐసీసీ ఫైనల్ లో కివీస్ పై నెగ్గడం ఇదే తొలిసారి. 1988లో షార్జా లో జరిగిన ఐసీసీ ఫైనల్ లో భారత్ కు విజయాన్ని అందించిన కెప్టెన్ గా రవిశాస్త్రి నిలిచాడు. ఆ తర్వాత మూడున్నర దశాబ్దాల అనంతరం ఓ ఐసీసీ ఈవెంట్ ఫైనల్లో కివీస్ ను రోహిత్ శర్మ సారథ్యంలోని భారత్ చిత్తు చేసింది. ఈ ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశలోనూ కివీస్ ను భారత్ మట్టి కరిపించింది. 2003 వన్డే వరల్డ్ కప్ లో గంగూలీ నేతృత్వం లోని జట్టు విజయం అనంతరం న్యూజిలాండ్ పై భారత్ నెగ్గిన ఐసీసీ టోర్నీ మ్యాచ్ ఇది కావడం విశేషం. తాజాగా ఆదివారం ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ లో మరో బంతులు మిగిలి ఉండగానే నాలు వికెట్ల తేడాతో రోహిత్ కెప్టెన్సీలో విజయం దక్కింది. దాంతో 2000 సంవత్సరంలో ఐసీసీ చాంపియన్ ట్రోఫీ ఫైనల్ భారత్ కు ఎదురైన ఓటమికి 25 ఏళ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకున్నట్లు అయింది. సౌరవ్ గంగూలీ అనంతరం రెండు దశాబ్దాలుగా ఐసిసి టోర్నీలో కివీస్ పై భారత్‌కు విజయాలు దక్కలేదు. మరోవైపు రోహిత్ కెప్టెన్సీలో భారత్ వరుసగా రెండో మేజర్ ఐసీసీ టోర్నీని తమ ఖాతాలో వేసుకుంది. గత ఏడాది టి20 వరల్డ్ కప్ నెగ్గిన భారత్, అనంతరం జరిగిన ఐసిసి ఛాంపియన్ ట్రోఫీ ని ముద్దాడింది. ఎలాంటి ఓటమి లేకుండా రెండు ఐసీసీ టోర్నీలు (టీ20 వరల్డ్ కప్ 2024, చాంపియన్స్ ట్రోఫీ 2025) అందించిన కెప్టెన్‌గా రోహిత్ నిలిచాడు. మరోవైపు న్యూజిలాండ్ ను చూసి క్రికెట్ ప్రేమికులు జాలి చూపుతున్నారు. 2015, 2019 వన్డే వరల్డ్ కప్ లలో ఫైనల్స్ లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ చేతిలో ఓటమి పాలైంది. తాజాగా భారత్ చేతిలో ఓటమితో మరో ఐసీసీ మేజర్ ట్రోఫీని కివీస్ కోల్పోయింది. గత కొన్నేళ్లుగా నిలకడగా, మంచి ప్రదర్శన చేస్తున్న జట్లలో న్యూజిలాండ్ ఒకటి. కానీ టైటిల్ రేసులో తడబడి వరుస ట్రోఫీలు కోల్పోతుంది. కానీ జెంటిల్మెన్ గేమ్ లో వాళ్ల స్ఫూర్తి, స్పోర్టివ్ స్పిరిట్ క్రికెట్ ప్రేమికులు ఎన్నటికీ మరిచిపోరు.




# అయ్యర్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు

## అతడు ఓ సైలెంట్ హీరో అంటూ పొగడ్తలు

ఛాంపియన్స్ ట్రోఫీలో నిలకడగా రాణించిన టీమ్‌ఇండియా టైటిల్ దక్కించుకుంది. ఈ టోర్నీలో జట్టు మొత్తం అద్భుతంగా రాణించింది. ఒక్కో మ్యాచ్‌లో ఒక్కో ప్లేయర్



అదరగొట్టాడు. ఈ విజయంలో జట్టులోని ప్లేయర్లంతా ముఖ్య పాత్ర పోషించారు. మరీ ముఖ్యంగా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్. నాలుగో స్థానంలో వచ్చిన అయ్యర్ ఈ టోర్నీలో జట్టుకు వెన్నుముకలా నిలబడ్డాడు. దీంతో కెప్టెన్ రోహిత్ శర్మ అయ్యర్‌పై ప్రశంసలు కురిపించాడు. ఫైనల్ మ్యాచ్ అనంతరం అయ్యర్ గురించి రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అతడు ఓ సైలెంట్ హీరో అని హిట్ మ్యాన్ కొనియాడాడు. 'పరిస్థితులు కష్టంగా ఉంటాయని మాకు తెలుసు. కానీ, అందుకు మేము బాగా అలవాటు పడ్డాం. ఛాంపియన్స్ ట్రోఫీలో మొదటి మ్యాచ్ బంగ్లాతో ఆడాం. ఆ మ్యాచ్ లో 230 పరుగుల లక్ష్య ఛేదనే. కానీ వికెట్ కొంచెం నెమ్మదిగా ఉ ందని మాకు తెలుసు. అప్పుడు భాగస్వామ్యాలు నెలకొల్పడం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు' 'పాకిస్థాన్, కివీస్‌తో ఆడిన లీగ్ మ్యాచ్‌ల్లోనూ శ్రేయస్ ఆదుకున్నాడు. ఇక ఫైనల్ మ్యాచ్‌లో నేను మూడో వికెట్‌గా ఔటయ్యాను. ఆ పరిస్థితుల్లో జట్టుకు 50-70 పరుగుల భాగస్వామ్యం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేశాడు. అతడు ఈ టోర్నమెంట్‌లో సైలెంట్ హీరో అని మర్చిపోవద్దు' అని రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ టీమ్ ఇండియాకు చాలా కీలకమయ్యాడని రోహిత్ అభిప్రాయపడ్డాడు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో విరాట్ కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడని కొనియాడాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు కష్టకాలంలో ఉన్నప్పుడు శ్రేయస్ ఆదుకున్నాడని హిట్‌మ్యాన్ ప్రశంసించాడు. కాగా, గతేడాది అయ్యర్ తన కెరీర్‌లో కఠిన పరిస్థితులను చవిచూశాడు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అయ్యర్‌ను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అంతేకాకుండా జాతీయ జట్టుకు కూడా అయ్యర్ దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడి పని అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ అయ్యర్ మాత్రం పడిలేచిన కెరటంలా తిరిగొచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 243 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఓవరాల్‌గా ఈ టోర్నీలో ఎక్కువ పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అలాగే టీమ్‌ఇండియా తరఫున హయ్యెస్ట్ రన్స్ శ్రేయస్ అయ్యర్‌వే కావడం విశేషం.



# అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్

## సోషల్ మీడియాలో పుకార్లపై జడ్డూ

2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత టీమ్‌ఇండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తారని కథనాలు వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై రోహిత్, విరాట్ ఆదివారం మ్యాచ్ అనంతరం స్పందించారు. ఇప్పట్లో రిటైర్మెంట్ ఆలోచనలు లేవని క్లారిటీ ఇచ్చేశారు. కానీ, జడేజా మాత్రం కచ్చితంగా వైట్‌బాల్ క్రికెట్‌కు గుడ్ బై చెబుతాడని ప్రచారం కొనసాగింది. ఫైనల్ మ్యాచ్‌లో జడేజా తన బౌలింగ్ కోటా పూర్తి చేసిన తర్వాత విరాట్‌ను హగ్ చేసుకున్నాడు. అయితే జడ్డూ తన కెరీర్‌లో ఆఖరి స్పెల్ బౌలింగ్ చేసేశాడని, అందుకే విరాట్ ఎమోషల్ హగ్ ఇచ్చాడని వార్తలు వచ్చాయి. కానీ, మ్యాచ్ తర్వాత జడ్డూ కూడా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడలేదు. ప్రస్తుతం తన రిటైర్మెంట్‌పై ప్రచారం సాగుతున్న నేపథ్యంలో జడ్డూ తాజాగా స్పందించాడు. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేశాడు. 'అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్' అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చాడు. అంటే తన రిటైర్మెంట్‌పై వస్తున్నవన్నీ రూమర్సే అని జడ్డూ ఈ విధంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాను కూడా మరికొంత కాలం వన్డేల్లో కొనసాగనున్నట్లు చెప్పకనే చెప్పాడు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. ఓ వైపు ట్రోఫీ నెగ్గిన ఆనందం, మరోవైపు సీనియర్లు ఇంకా జట్టులో కొనసాగుతున్నందుకు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఛేజింగ్ చివర్లో హార్దిక్ పాండ్య ఔట్ అవ్వడం వల్ల రవీంద్ర జడేజా క్రీజులోకి వచ్చాడు. అప్పటికి భారత్ విజయానికి 15 బంతుల్లో 11 పరుగులు కావాలి. జడ్డూ తాను ఎదుర్కొన్న తొలి రెండు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఇక 7 బంతుల్లో 2 పరుగులు కావాల్సి దశలో జడ్డూ ఫోర్ బాది, ఒక ఓవర్ మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించేశాడు. అనంతరం పుష్ప రేంజ్‌లో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. జడ్డూ అంటే నేషనల్ కాదు ఇంటర్నేషన్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు.



# మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతా

## మా గురించి దుష్ప్రచారం చేయొద్దు.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్



మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. కీలకమైన మ్యాచ్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్న రోహిత్ శర్మ తన కెరీర్ ప్లాన్ పై స్పందించాడు. తాను వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేశాడు. తాను రిటైర్ అవుతున్నానంటూ దుష్ప్రచారం చేయవద్దని సైతం రోహిత్ శర్మ సూచించాడు. మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతానని చెప్పడంతో 2027 వన్డే వరల్డ్ కప్ నెగ్గడమే రోహిత్ శర్మ బిగ్ టార్గెట్ అని హాట్ టాపిక్ అవుతోంది. మాకు మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. దుబాయ్ మాకు హోమ్ గ్రౌండ్ కాదు కానీ ప్రేక్షకుల మద్దతుతో దీన్ని మా హోమ్ గ్రౌండ్‌గా మార్చారు. ఈ విజయం చాలా సంతృప్తినిచ్చింది. మా స్పిన్నర్లపై ఎన్నో చాలా అంచనాలు ఉ న్నాయి. అందుకు తగ్గట్లుగా వారు రాణించారు. మంచి బౌలింగ్‌తో టోర్నీకి వచ్చాం. కేఎల్ రాహుల్ స్థిరంగా ఉ న్నాడు. నిలకడగా ఆడుతూ ఒత్తిడికి ఎప్పుడూ భయపడలేదు. ఒత్తిడిలో తను సరైన షాట్లను ఎంచుకుంటాడు. బ్యాటర్లు కీలక సమయంలో రాణించి పరుగులు చేశారు. వరుణ్ చక్రవర్తిలో ఏదో తెలియని మ్యాజిక్ ఉంది. ఇలాంటి పిచ్‌లపై ఆడితే జట్టులో కచ్చితంగా వరుణ్ లాంటి ఆటగాళ్లు ఉండాలని కెప్టెన్ కోరుకుంటాడు. మొదట్లో ఆడకపోయినా, తరువాత అవకాశాలు సద్వినియోగం చేసుకుని వికెట్ల వేట కొనసాగించాడు. మాకు ఎంతో మద్దతు తెలిపిన అభిమానుకు థ్యాంక్స్. వారికి మా అందరి తరఫున కృతజ్ఞతలు. 'గతంలో వరల్డ్ కప్ ముందు అప్పటి కోచ్ రాహుల్ ద్రావిడ్ తో మాట్లాడా. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సైతం కోచ్ గౌతం గంభీర్ తో నా బ్యాటింగ్ గురించి మాట్లాడాను. భిన్నంగా ట్రై చేయాలని, జట్టు కోసం నా శైలిని మార్చుకుని మొదట్నుంచీ దూకుడుగా ఆడాలని చర్చించా. కొన్ని ప్రయోగాలు చేసినప్పుడు అన్ని ఫలితాలు మనకు అనుకూలంగా రావు. స్వభావాన్ని బట్టి అర్థం చేసుకుని ఆడటం కాకుండా, అటాకింగ్ మోడ్ లోకి వెళ్లాను. జట్టు ప్లాన్ ప్రకారం చాలా వరకు అమలు చేశాం. మాకు బ్యాటింగ్ లో డెప్త్ ఉంది. 5, 6 వికెట్లు తరువాత సైతం జడేజా బ్యాటింగ్ కు వస్తాడు. దాంతో చివర్లో వాళ్లు ఫినిష్ చేస్తారని గట్టిగా నమ్మేవాడ్ని. అందువల్లే చాలా మ్యాచ్ లలో వేగంగా ఆడేందుకు ప్రయత్నించి వికెట్లు సమర్పించుకున్నానని' రోహిత్ శర్మ తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మొదట న్యూజిలాండ్ ను 50 ఓవర్లలో 7 వికెట్లకు 251కే కట్టడి చేసిన భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఛాంపియన్స్ ట్రోఫీని మూడు సార్లు నెగ్గిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. గంగూలీ కెప్టెన్సీలో ఒకసారి, ధోనీ సారథ్యంలో ఒకటి, తాజాగా రోహిత్ శర్మ మూడో కప్ అందించాడు.



# ఐపీఎల్ సీజన్ నుంచి తప్పుకున్న హ్యారీ బ్రూక్

ఐసీసీ ఛాంపియన్స్ 2025 ట్రోఫీ ఘనంగా ముగిసింది. మరో 12 రోజుల్లో మెగా లీగ్ ఐపీఎల్ 2025 అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో దిల్లీ క్యాపిటల్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఓ స్టార్ ప్లేయర్ జట్టుకు దూరం కానున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్‌హ్యారీ బ్రూక్ తెలిపాడు. తదుపరి సిరీస్‌ల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రూక్ పేర్కొన్నాడు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు క్షమాపణలు కూడా చెప్పాడు. అయితే ఆ మధ్య జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రూ.6.25 కోట్ల భారీ ధరకు బ్రూక్‌ను దిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. పైగా బ్రూక్.. డబ్బులు పెట్టిన కొనుగోలు చేశాక ఐపీఎల్ నుంచి వైదొలగడం ఇది వరుసగా రెండో సారి. గత సీజన్ లోనూ వ్యక్తిగత కారణాలతో దూరమయ్యాడు.బీసీసీఐ కొత్త రూల్స్ ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ప్లేయర్, ఆ తర్వాత ఐపీఎల్ నుంచి తప్పుకోకూడదు. ముఖ్యంగా సరైన కారణంగా లేకుండా తప్పుకుంటే అతడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. కాబట్టి హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఓటమి నేపథ్యంలో ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్సీకి జోస్ బట్లర్ రాజీనామా చేశాడు. అతడి స్థానంలో బ్రూక్ కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉ ంది. అందుకే అతడు జట్టు కోసం ఇప్పుడు ఐపీఎల్ ను వదులుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.



## ఈ నెల 21న ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా గ్రాండ్ థియేట్రిల్ రిలీజ్ కు వస్తున్న పొయెటిక్ మూవీ "కాలమేగా కరిగింది"

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ ఫిల్మ్ "కాలమేగా కరిగింది" ఈ నెల 21న ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన టీజర్, 'ఊహలోన ఊసులాడే..' పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆర్టిస్టిక్ వ్యాల్యూస్ ఉన్న లవ్ స్టోరీగా "కాలమేగా కరిగింది" సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందనే నమ్మకాన్ని మూవీ మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు.

## నితిన్, వెంకీ కుడుముల, మైత్రీ మూవీ మేకర్స్ రాబిన్‌హుడ్‌లో హాటెస్ట్ అవతార్‌లో కేతిక శర్మను ప్రజెంట్ చేస్తూ స్పెషల్ సాంగ్ "అది ధ సర్ప్రైజ్" విడుదల

వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్ నటించిన రాబిన్ హుడ్ చిత్రం నుంచి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడవ సింగిల్ "అది ధ సర్ప్రైజ్" ను విడుదల చేశారు. మొదటి రెండు పాటలు బ్లాక్ బస్టర్స్ అయిన తర్వాత ఈ పాటను ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించింది.
టైటిల్ కి తగినట్లుగా, ఈ పాట కేతిక శర్మ పాత్ర చుట్టూ ఉన్న ఆశ్చర్యకరమైన మరియు హాస్యభరితమైన సంఘటనల శ్రేణిని ప్రదర్శిస్తుంది.జివి ప్రకాష్ కుమార్ బీట్‌లతో కూడిన హై-ఎనర్జీ మాస్ పాటను అందించారు మరియు వీణ, నాదస్వరం జోడించడం వలన దానికి ప్రత్యేకమైన, క్లాసీ టచ్ వచ్చింది.
ఈ ప్రత్యేక పాటలో కేతికా శర్మ తన అద్భుతమైన జాస్మిన్ బ్లౌజ్ మరియు ఎనర్జిటిక్ డాన్స్ మూవ్స్ తో తన గ్లామర్ ని జోడించి, పాటను విజువల్ ట్రీట్‌గా మార్చింది. సోషల్ మీడియా లో ఇన్స్టంట్ హిట్ గా నిలిచిన ఈ పాట థియేటర్స్ లో ప్రేక్షకులను డాన్స్ చేపించడం పక్కాగా కనిపిస్తుంది.నీతి మోహన్ మరియు అనురాగ్ కులకర్ణి తమ అద్భుతమైన గాత్రాలతో ఈ పాటకు ప్రాణం పోశారు, అకాడమీ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసినసాహిత్యం పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ పాట వైబ్ కి తగ్గట్టు మంచి ఎనర్జిటిక్ గా ఉంది. "అది ధ సర్ప్రైజ్" నిస్సందేహంగా ఈ సంవత్సరం అత్యంత హాటెస్ట్ పాటలలో ఒకటిగా తన స్థానాన్ని సంపాదించుకుంది. ఈ పాటలో చివరి విజువల్స్‌లో నితిన్ మరియు శ్రీలీల కలిసి చేసిన డాన్స్ నెక్స్ట్ లెవెల్ కి తీసుకు వెళ్ళింది.
నవీన్ యెర్నేని మరియు వై రవిశంకర్ నిర్మించిన రాబిన్‌హుడ్ మార్చి 28న పెద్ద తెరపైకి రానుంది. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ, కోటి ఎడిటర్. రాం కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

విడుదల దగ్గర పడుతుండటంతో, చిత్ర యూనిట్ ప్రొమోషన్స్ లో జోరుని పెంచి ప్రేక్షకుల్లో సినిమా పై అన్ని రకాలుగా క్యూరియాసిటీ పెంచుతుంది.





## ఒకప్పుడు రూ. 2500 కోసం డ్యాన్స్ చేసిన బ్యూటీ

కోలీవుడ్ ఇండస్ట్రీ తండ్రి స్టార్ హీరో. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి బాటలోనే సినీప్రయాణం స్టార్ట్ చేసింది కూతురు. కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా పవల్ ఫుల్ విలన్‌గా మారి సత్తా చాటుతుంది. ప్రస్తుతం కోట్లాకు యజమానిగా మారిన ఆమె.. ఒకప్పుడు రూ.2500 కోసం రోడ్డుపై డ్యాన్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తమిళ్ స్టార్ బ్యూటీ వరలక్ష్మి శరత్ కుమార్. స్టార్ హీరో శరత్ కుమార్ కూతురే ఆమె. తండ్రి సపోర్ట్ లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నయనతార భర్త విఘ్నేశ్ దర్శకత్వం వహించిన పోడా పోడి సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో కొన్నాళ్లు సైలెంట్ అయిన ఆమె.. తర్వాత విలన్ పాత్రతో రీఎంట్రీ ఇచ్చింది. ముఖ్యంగా తెలుగులో విలన్ పాత్రలతోనే ఫేమస్ అయ్యింది. తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ భాషలలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. డేరింగ్ నటిగా పేరు సంపాదించుకుంది. ఇటీవలే తన స్నేహితుడు నికోలాయ్ సచ్ దేవ్ ను ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఓ డ్యాన్స్ షోలో తన భర్తతో కలిసి పాల్గొంది వరలక్ష్మి. ఆ షోలో ముగ్గురు పిల్లల తల్లి డ్యాన్స్ చేయడం చూసి ఆశ్చర్యపోయింది. ఈ క్రమంలోనే ఆమె మాట్లుడుతూ.. తాను ఇప్పటివరకు ఎవరికీ చెప్పని రహస్యాన్ని చెబుతానని తెలిపింది. గతంలో తాను రోడ్డుపైనే డ్యాన్స్ చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపింది. రూ.2500 కోసం ఫస్ట్ టైం ఓ షో కోసం రోడ్డు మీద డ్యాన్స్ చేశానని తెలిపింది. రోడ్స్ మీద డ్యాన్స్ చేయడం ఎవరూ తప్పుగా భావించవద్దని తెలిపింది.

## ప్రేమ వ్యాపారంగా మారితే.. విడిపోవడమే బేటర్ : తమన్నా

పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే



వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.' అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.

## కన్నప్ప' నుంచి విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ప్రేమ పాట విడుదల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు.

విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు-ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది.

శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రప ంచ వ్యాప ్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## ఎంటర్ టైన్ మెంట్ తో ఆకట్టుకుంటున్న 'హోం టౌన్' టీజర్, ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్న వెబ్ సిరీస్

ఆహా సబ్ స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు హోం టౌన్ వెబ్ సిరీస్ టీజర్ రిలీజ్ చేశారు. ఇంకా ఇంటర్నెట్ విస్తృతంగా అందుబాటులో లేని 2000 సంవత్సరంలో ఓ అందమైన గ్రామం నేపథ్యంగా ఈ సిరీస్ కథ సాగుతుంది. హోం టౌన్ టీజర్ కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో ఆకట్టుకుంది. ఇంటర్నెట్ మొదలైన ఎర్లీ డేస్ లో సోషల్ మీడియా అంటే తెలియక ముగ్గురు విద్యార్థులు చేసిన ఫన్ నవ్వించింది. స్కూల్ లైఫ్ లో విద్యార్థులు చేసే సరదా పనులు, అప్పుడే మొదలయ్యే ప్రేమలు..వంటి అంశాలతో ప్రతి ఒక్కరూ రిలేట్ అయ్యేలా హోం టౌన్ టీజర్ ఉంది. ఈ వెబ్ సిరీస్ ను నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ సిరీస్ కు సినిమాటోగ్రాఫర్ గా దేవ్ దీప్ గాంధీ కుందు పనిచేయగా..సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు.





## గోపీచంద్, సంకల్ప్ రెడ్డి, శ్రీనివాస చిట్టూరి, శ్రీనివాస సిల్వర్ స్క్రీన్, పవన్ కుమార్ ప్రజెంట్స్ న్యూ మూవీ గ్రాండ్ గా ప్రారంభం

మాచో స్టార్ గోపీచంద్, విజనరీ డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఒక ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మించనున్న ఈ హిస్టారికల్ ఎపిక్ మూవీని ఈరోజు గ్రాండ్ గా లాంచ్ చేశారు. లాంచింగ్ ఈవెంట్ కి కోర్ టీం, ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. IB 71 (స్కై బ్యాక్ డ్రాప్), ఘాజీ (వాటర్ బ్యాక్ డ్రాప్) అంతరిక్షం (స్పేస్ బ్యాక్ డ్రాప్) చిత్రాలతో విమర్శకులు, ప్రేక్షకుల ప్రశంసలు పొందిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి ఇప్పుడు సరికొత్త టెరిటరీలోకి అడుగుపెడుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో ఫైర్ ఎలిమెంట్ ని క్రియేటివ్ గా ఎక్స్ ప్లోర్ చేయనున్నారు. భారతీయ చరిత్రలో కీలకమైన, మరచిపోయిన సంఘటన విజువల్ వండర్ గా ప్రజెంట్ చేయనున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ నెవర్ బిఫోర్ రోల్ లో కనిపించనున్నారు. ఇది ఆయన వెర్సటాలిటీ హైలెట్ చేస్తుంది. 7వ శతాబ్దంలో జరిగే ఈ సినిమా, ఒక ముఖ్యమైన, ఇంకా అన్వేషించబడని చారిత్రక సంఘటనని ప్రేక్షకుల ముందుకు అద్భుతంగా తీసుకొస్తోంది. భారతీయ వారసత్వ మరచిపోయిన అధ్యాయానానికి జీవం పోస్తుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. HIT 1, HIT 2, గీత గోవిందం, సైంధవ్ వంటి విజయవంతమైన చిత్రాలకు పనిచేసిన మణికంధన్ ఎస్ డీవోపీగా పని చేస్తున్నారు. చిన్నా ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. పృథ్వీ మాస్టర్ యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. అద్భుతమైన ప్రతిభావంతులైన కోర్ టీమ్, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో ఈ సినిమా రూపొందుతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756